

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 28 | అక్టోబర్ | 2025 | పేజీలు : 23


# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి
- భక్తులకు ఇబ్బందులు రావద్దు
- వనదేవతలకు మొక్కులు
- మంత్రి సీతక్క



**తాడ్వాయి అక్టోబర్ 27మేజర్ న్యూస్ సూర్య :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఇప్పటికే తరలి వస్తున్నారు. కనుక భక్తులకు ఇబ్బందులు రాకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులలో వేగం పెంచి,నిర్ణీత సమయంలో మిగతా 6లో..



# ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 27, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. సోమవారం వరంగల్ లోని ఎనుమాముల మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిగతా 2లో..

సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతు రుణమాఫీ

పత్తి విక్రయించిన మూడు నుండి ఐదు రోజుల్లోనే రైతు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ

సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు

రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఎనుమాముల మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



# కోటగుళ్ళకు... కార్తీక శోభ...

2లో

తొలి సోమవారం పోటెత్తిన భక్తులు

గణపతి నందీశ్వరుడు గణపేశ్వరునికి రుద్రాభిషేకం

స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

తులసి, ఉసిరికోటల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు

శివనామ స్మరణతో మార్మోగిన కోటగుళ్లు

# ముగిసిన లక్కీ డ్రా

లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు

మద్యం షాపులకు కలెక్టర్ల ఆధ్వర్యంలో లక్కీ డ్రా

డిసెంబర్ 1 నుంచి కొత్త మద్యం షాపులు ప్రారంభం




2లో

# జిల్లా ప్రధాన ఆసుపత్రి పై ప్రజలకు నమ్మకం పోయింది

ప్రారంభోత్సవాలు కాదు పనితనం చూపించాలి

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



7లో

# సూర్య వార్త కథనానికి

స్పందించిన మున్సిపల్ అధికారులు

నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటాం

మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్





మహబూబాబాద్ లో ప్లాస్టిక్ భూతం

# ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు

మొదటి పేజీ తరువాయి..

ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దిగంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ,ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతున్నందున, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేం దుకు కమిటీని వేయడం జరిగిందన్నారు. పత్తిని విక్రయించిన మూడు నుండి ఐదు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్ లో నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. రైతుల సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, వడ్లు కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతులకు డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.సీసీఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు ఏ ఇబ్బందీ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని, వరి, మొక్కజొన్న కేంద్రాలు ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద తేమ యంత్రాలు ఉన్నాయని, రైతుల పొలాల వద్దనే తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సంవత్సరం 32298 క్వింటాళ్ల పత్తి మార్కెట్ యార్డ్ కు వచ్చిందని, జిల్లాలో మొత్తం 23 జిన్నింగ్ మిల్లులో సామర్థ్యం రోజుకు 4980 బెల్లు అని అన్నారు. మద్దతు ధర 8110



రూపాయలు కల్పించడం జరిగిందని, తేమశాతం 8 శాతానికి మించ కూడదని, ఇంటి వద్దనే పత్తి ఆరబెట్టుకుని నాణ్యతగా పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ఆన్లైన్లోనే రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏఈఓ ల ద్వారా చేపట్టి రైతులకు జిన్నింగ్ మిల్లుల వద్ద వేచి ఉండే ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పత్తిని అమ్ముకునే వారు రైతులు నేరుగా మార్కెట్ కు మిల్లులకు రాకుండా కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని ఆయా మిల్లులకు కేటాయించిన తేదీల్లో అమ్ముకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 5995779, వాట్సాప్ నెంబర్ 889728 1111 కు సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం ఏనుమాములవ్యవసాయ మార్కెట్ యార్డులో సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్లో అగ్రిటెక్ ను సందర్శించి వ్యవసాయంలో ఆధునీకరణపై ప్రదర్శించిన వ్యవసాయానికి సంబంధించిన వివిధ రకాలైన యంత్రాలు, పనిముట్లు పరికరాలను పరిశీలించిన మంత్రి వ్యవసాయంలో వినూత్న పద్ధతులను పాటించి సాంకేతికతను వినియోగించుకొనిఅగ్రిటెక్ లో ఉన్న యంత్రాలను రైతులు సబ్సిడీ ధరలపై కొనుగోలు చేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, సిసిఐ జనరల్ మేనేజర్ మోహిత్ శర్మ, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,డిసిఓ నీరజ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.










## కోటగుళ్ళకు... కార్తీక శోభ...



గణపురం, రూరల్ అక్టోబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: కార్తీక మాసం తొలి సోమవారం కోటగుళ్ళకు కొత్త శోభ సంతరించుకుంది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసి పోయింది. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరు నికి రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూల మాలలో పట్టు



వస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్తీక మాసం తొలి సోమవార పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి



పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజాలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు తులసి ఉసిరి కోటల వద్ద కార్తీకదీపాలను వెలిగించి అనంతరం దీప దానాలు చేశారు.ఈ సందర్భంగా కోటగుళ్ల దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు.

## ముగిసిన లక్కీ డ్రా

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , అక్టోబర్ 27, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమవారం లాటరీ పద్ధతిన మద్యం షాపులను కేటాయించారు. మద్యం షాపులకు జిల్లా కలెక్టర్లు డ్రా తీసి సంబంధిత నెంబర్ ను ప్రకటించారు. ఉమ్మడి జిల్లాలోని 294 మద్యం షాపులకు 10,493 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో గౌడ కులస్తులకు కేటాయించిన దుకా ణాలకు 2,050 దరఖాస్తులు, ఎస్సీ రిజర్వు డ్ దుకాణాలకు 1,023, ఎస్టీ రిజర్వుడ్ దుకాణాలకు 651 , ఓపెన్ టెండర్ల కు 6,769 దరఖాస్తులు అందాయి. రిజర్వేషన్లు, ఓపెన్ టెండర్ల ప్రకారం ఎక్సైజ్ అధికారులు లాటరీ ప్రక్రియ నిర్వహించారు. రిజర్వేషన్ల ప్రకారం మద్యం షాపులకు ఆయా జిల్లాల కలెక్టర్లు డ్రా తీసి షాపు యజ మానులను తేల్చారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన

**బాలికల కోసమే కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఏర్పాటు**

**పదవ తరగతి పరీక్షలలో రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేయాలి**

**మంత్రి ధనసరి సీతక్క**



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 27 (మేజర్ న్యూస్): బాలికలు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఏర్పాటు ఏర్పాటు చేసి విద్యార్థినిలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రతి బాలిక ఉన్నత చదువులు చదవాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని మాధవరావు పల్లి గ్రామంలో 2 కోట్ల 30 లక్షల నిధులతో నిర్మించిన కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయము తరగతి గదులు, ప్రయోగశాలలను కలెక్టర్ దివాకర్ టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవసరం లేదనే సనాత ధర్మం పాటిస్తూ వంటగదిలకే పరిమితం చేశారని, నేడు మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని వివరించారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి విద్యా బోధన చేశారని, అప్పటి నుండి ఇప్పటి వరకు మహిళలు విద్యను బోధిస్తున్నారని తెలిపారు. బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఉండాలని ఉద్దేశంతో మహాత్మా గాంధీ సతీమణి కస్తూరిబా గాంధీ పేరుతో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఎంత నేర్చుకున్నామనేది ముఖ్యం కాదని నేర్చుకున్న పరిజ్ఞానాన్ని పదిమందికి తెలపడమే గొప్ప విషయమని అన్నారు. తాను సైతం ప్రభుత్వ హాస్టల్లో ఉండి విద్యను అభ్యసించానని, ప్రతి బాలిక తమ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేశామని, నేడు బాలికలకు నూతన భవనం నిర్మాణంతో తరగతి గదులు, ప్రయోగశాలల అన్ని సమస్యలు తీరిపోయాయని తెలిపారు. విద్యా బోధనలు చేసే ఉపాధ్యాయురాలు తమ స్వంత పిల్లల లాగానే విద్యను అభ్యసిస్తున్న బాలికలను చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఎడ్యుకేషన్ ఇంజనీర్ అరుణ్ కుమార్, డిఈఓ సిద్ధార్థ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.







## అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

**2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**

**మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు**



వరంగల్, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ : తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వా టిల్లకుండా జాగ్రత్తలు పాటిం చాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమ వారంరాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ నుంచి పత్తి , ధాన్యం, మొక్కజొన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ₹రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జిల్లా కలెక్టర్ లు జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని పేర్కొన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని మంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజొన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కల్లాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలని అన్నారు. పంచాయతీ సెక్రటరీలు గ్రామాల లో టామ్ టామ్ లు నిర్వహించి తద్వారా రైతుల కు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. డి సి ఎస్ ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి హెల్ప్ లైన్ నెంబర్ 7995050785 రైతులకు అందుబాటులో ఉంటుందని వారు అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో , ఇన్చార్జ్ డిఆర్డిఓ రాం రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డి సి ఓ నీరజ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డి.ఎన్.ఓ సురేఖ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జెడ్.పి.సీ.ఈ.ఓ పురుషోత్తం, రెవెన్యు డివిజినల్ అధికారి కృష్ణవేణి లు సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామానికి చెందిన కొండా భారతమ్మ తనకున్న సర్వే నెంబర్ లో భూమి యొక్క సరిహద్దుల నిర్ణయించి ఇవ్వగలరని కోరారు.కేసముద్రం గ్రామానికి చెందిన పొదిల వెంకట్ రెడ్డి వృద్ధాప్యంలో ఉన్న తనను తన కుమారులు పట్టించుకోకుండా తన భూమిని సాగు చేసుకుంటూ అట్టి భూమిని కాజేయడానికి ప్రయత్నిస్తున్నారని వారి నుండి తనకు రక్షణ కల్పించి ఆదుకోవాలని కోరారు.మరిపెడ మండలం ఏడ్చర్ల గ్రామ పరిధి గుర్రప్ప తండకు చెందిన గుగులోతు తిరుపతి తను వికలాంగుడినని తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని కోరారు.గార్ల మండలం పెద్ద కృష్ణాపురం గ్రామానికి చెందిన కొత్త రమేష్ తను పుట్టుకతోనే అందుడినని వైద్యశాఖ వారు 2010 సంవత్సరంలో ఇచ్చిన సదరం సర్టిఫికెట్ లో 75% గా నా వైకల్యం ఉన్నదని ప్రస్తుతం నా కంటి చూపు పూర్తిగా దెబ్బతిన్నదని దయచేసి నా వైకల్య శాతాన్ని పెంచి నా సదరం సర్టిఫికెట్ మార్పు చేసి ఇవ్వాలని కోరారు.వివిధ శాఖలకు సంబంధించి ఈరోజు నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన 104 దరఖాస్తులకు అధికారులకు పరిష్కారానికై ఆదేశించారు.ఈ ప్రజావాణి డి.ఆర్.డి.ఏ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఎల్.డి.ఎం. యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్లు మదన్ మోహన్, రాఘవరెడ్డి సంబంధిత జిల్లా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్







ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 27 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 61 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 19, గృహ నిర్మాణ శాఖకు 10 పెన్షన్ 5, ఉపాధి కల్పనకు 4, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ప్రజావాణికి 112 దరఖాస్తులు



హనుమకొండ సూర్య ప్రతినిధి ,అక్టోబర్ 27, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవిస్తూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి వినతులను స్వీకరిస్తూ సమస్యలపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి 112 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో డిఆర్వో వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



## పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

### నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): లిక్కర్ షాపులకు టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్పష్టం చేశారు.జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా కేంద్రంలోని సబ్ జైల్ దగ్గర ఉన్న ఏ.బి వేడుకల మందిరంలో సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో మొత్తం 61 లిక్కర్ షాపులు ఉన్నాయని, సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1800 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నాగేశ్వర్ రావు,



భిక్షపతి,అశోక్ మరియు ఎస్సై లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









## అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా

# జాగ్రత్తలు పాటించాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి**

**2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**

**పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు**

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 27, మేజర్ న్యూస్: తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ నుంచి పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి హనుమకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ , అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజోన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జిల్లా కలెక్టర్ లు జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా





చూడాలని అన్నారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కల్లాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పత్తి, వరి పండించిన రైతులు తమ పంట ఉత్పత్తులను ఆరబెట్టుకోవాలని మంత్రి సూచించారు. 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే సిసిఐ కేంద్రంలో పత్తి కొనుగోలు చేయరని పేర్కొన్నారు. మన రైతులకు నష్టం కలగవద్దని వీలైనంతవరకు పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ధాన్యం, పత్తి, మొక్కజోన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందని అన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉధృతంగా జరుగనుందని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నామని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా ప్రస్తుతం పత్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల అప్ డేట్ మొబైల్ నెంబర్ వివరాలు సేకరించి షెడ్యూల్ ప్రకారం పత్తి కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.కపాస్ కిసాన్ యాప్ లో కౌలు రైతుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారుల లాగిన్ లో అవకాశం కల్పించామని అన్నారు. పతి పంట పండించిన కౌలు రైతులు తమ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారికి అందించాలని సిఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ. మేన శ్రీను, డి.సి.ఓ. సంజీవరెడ్డి, డి.ఏ.ఓ. రవీంద్ర సింగ్ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**తుఫాను దృష్ట్యా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 27 మేజర్ న్యూస్: రాబోయే మూడు రోజులు తుఫాను ప్రభావం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పౌర సరఫరాలు శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ధాన్యం, పత్తి, మొక్క జొన్న, సోయా కొనుగోళ్లు, రానున్న మూడు రోజులు తుఫాను ప్రభావం ఉన్న దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పకడ్బందీ టీమ్ వర్కుతో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చేయాలని సూచించారు. తుఫాను తీరం దాటే సమయంలో ఎక్కువ ప్రభావం ఉంటుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తూఫాను తీవ్రత తగ్గే వరకు రైతులు కోతలు కొయొద్దని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆరుబయట ఉన్న ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుండి దాన్యం, మొక్కజొన్న, సోయా రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. పంటలను మ్యాచింగ్, బ్యాచింగ్ చేయాలని స్పష్టం చేశారు. రైతులు పత్తి పంటను తేమ లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రాబోయే మూడు రోజుల్లో తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉందని రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.వరి పంట సాగు చేసిన రైతులు తుఫాన్ తరువాత పంట కోతలు కోయాలని కోతలు వాయిదా వేయడం వల్ల ధాన్యం పాడవకుండా ఉంటుందని, కోతలు కోయకుండా ఉంటే పంట త్వరగా ఆరడానికి అవకాశం ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సరిహద్దు జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సన్న వడ్ల కు బోనస్ చెల్లిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి వచ్చి రైతులు మన రాష్ట్రంలో ధాన్యం అమ్మే అవకాశం ఉందని కలెక్టర్లు అప్రమత్తగా వ్యవహరించాలని సూచించారు.రాబోయే రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అలాగే ప్రభుత్వ యంత్రాంగం సూచనలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, ఉద్యాన శాఖ అధికారి సునిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ

**చల్వాయి, గోవిందరావుపేట, దుకాణాల డ్రా నిలిపివేత**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 27 మేజర్ న్యూస్: భూపాలపల్లి ములుగు జిల్లాలకు సంబంధించిన మద్యం షాపులో ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతిన పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్





శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు గాను మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియను జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో లాటరీ పద్ధతిలో నిర్వహించారు.ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు మొత్తం 59 మద్యం దుకాణాల ఎంపికకు లాటరీ ప్రక్రియ చేపట్టగా, అందులో 57 దుకాణాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా వీడియో గ్రఫీ మధ్య విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గెజిట్ నంబర్ 49 చల్వాయి గ్రామం,గెజిట్



నంబర్ 50 గోవిందరావుపేట, ములుగు జిల్లా మధ్యం దుకాణాలకు ప్రోహిబిషన్, ఎక్సైజ్ కమీషనర్ హైదరాబాద్ ఉత్తర్వులు మేరకు లక్కీ డ్రా తీయడం నిలిపి వేశామని, తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా షాపు నెంబర్ 40కు అత్యధికంగా 77 దరఖాస్తులు రాగా, డ్రా ద్వారా 46 నెంబర్ దుకాణం ఎంపికైనట్లు తెలిపారు. డ్రా కార్యక్రమం పటిష్ట బందోబస్తు మధ్య నిర్వహించగా, ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఈ ఎస్ ఎస్ శ్రీనివాస్, డీఎస్పీ సంపత్ రావు, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పులకించిన కాళేశ్వర క్షేత్రం

**క్యూ లైన్ లో బారులు తీరిన భక్తజనులు**

**సోమవారం విశేష పూజలు అందుకున్న స్వామివారు**

**సాయంకాలం గోదావరి నదిహారతిని తిలకించి**

**పారవశ్యం చెందిన భక్తులు**









కాళేశ్వరం అక్టోబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి ఆలయాన్ని కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో మహారాష్ట్ర చత్తీస్గఢ్ తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. కార్తీక సోమవారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు తమ కోరికలను నెరవేర్చుకునేందుకు వేకువ జాము నుంచే పవిత్ర త్రివేణి సంగమం గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి మాతకు దీపాలు సమర్పించి పూజలు నిర్వహించారు. దీంతో గోదారి వద్ద సందడి నెలకుంది.పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం ఆలయానికి చేరుకొని క్యూ లైన్ లో నిలబడి స్వామివారి దర్శనం చేసుకుని శుభానందా దేవి ఆలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు ఉసిరి చెట్టు కింద లక్ష వత్తుల పూజలు నిర్వహించారు. కాళేశ్వరం తరలి వచ్చిన భక్తులు సాయంకాలం గోదావరి నది హారతిని తిలకించి భక్తులు పారవశ్యం చెందారు. హైదరాబాద్ వాస్తవ్యులు సతీష్ గౌడ్ భక్తులకు పాలు పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గోదావరి తీరం వద్ద ఆలయ పరిసర ప్రాంతాలలో వాహనాల పార్కింగ్ ల వద్ద భక్తులకు బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ ఐ జి. తమాషా రెడ్డి పోలీస్ సిబ్బందిని ఏర్పాట్లు చేశారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



మొదటి పేజీ తరువాయి..

పూర్తి చేయాలని అన్నారు.సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఐటిడిఎ గెస్ట్ హౌజ్ లో అధికారులతో సమీక్ష సమావేశం లో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్ల ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపించకుండా స్టీల్, సిమెంట్ తో పుట్టింగ్ చేయాలని అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ముందుగా వారికి గిరిజన సాంప్రదాయం ప్రకారం పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం సమ్మక్క, సారలమ్మ ,గోవిందరాజు,పగిడిద్ద రాజులకు పసుపు,కుంకుమ సీరె,సారే, పూలు, పండ్లు





సమర్పించి మొక్కులు చెల్లించారు.పూజారులు, దేవదాయశాఖ అధికారులు శేషా వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్,అదనపు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,ఆర్డీఓ వెంకటేష్ , డీఎస్పీ రవీందర్,స్థానిక తహశీల్దార్ సురేష్ బాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు,ఆర్ ఆండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రధాన ఆసుపత్రి పై ప్రజలకు నమ్మకం పోయింది



ఆస్పత్రిలో తగ్గిన జవాబుదారితనం

ఆపరేషన్ లు ప్రసవాల సంఖ్య భారీగా తగ్గినా పట్టించుకోని అధికారులు

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది

ఆస్పత్రి చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారం

దుర్గంధం వెదజల్లుతున్న పట్టించుకోని అధికారులు

ప్రారంభోత్సవాలు కాదు పనితనం చూపించాలి

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జిల్లా ప్రధాన ఆసుపత్రి సందర్శన

సూపరింటెండెంట్ తీరుపై అసహనం

భూపాలపల్లి,సూర్య ప్రతినిధి అక్టోబర్ 27 మేజర్ న్యూస్: జిల్లా ప్రధాన ఆసుపత్రి పై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని ఆస్పత్రి నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని ఆపరేషన్ల తోపాటు 50 శాతం ప్రసవాల సంఖ్య తగ్గిపోయిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం అన్ని విభాగాల్లోనూ సిబ్బంది పనితీరును గమనించారు.ఇది హాస్పిటలేనా అంటూ సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅర్బటాలతో ప్రారంబోత్సవాలు చేయడం కాదని మంత్రి, ఒక్క రివ్యూ పెడితే వంద సమస్యలు పరిష్కారం అవుతాయని ఎక్కడ చూసిన అపరిశుభ్రతే..అడిగితే నీకేం తెలుసంటూ దబాయిస్తున్నారని అన్నారు. ఆసుపత్రి సిబ్బందిని పనిచేయమంటే పైరవీలు చేస్తున్నారనిఆసుపత్రి పై ప్రజలకు అపనమ్మకం ఏర్పడిందని ఈ సందర్భంగా అన్నారు.ప్రజలు ఆసుపత్రి నిర్వహణ లోపాలను మా దృష్టికి తీసుకురాగ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించడం జరిగిందని అన్నారు ఆసుపత్రిలో చెత్త పెరుకపోయిందని టాయిలెట్స్ అపరిశుభ్రంగా దుర్వాసన వెదజల్లుతున్నాయనిఇదేంటి అని ప్రశ్నించ్చిన మహిళలపై మీకేం తెలుసంటూ దురుసుగా ప్రవర్తించడం సరియైన పద్ధతి కాదని, వారి పద్ధతి మార్చుకోవాని హెచ్చరించారు.అదే విధంగా సరైన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి సర్వర్





సమస్య లేకుండా చేసి పేషెంట్ వెయిటింగ్ లేకుండా చూడాలని.గర్భిణీలు వారి వివరాలు నమోదు చేసుకోవడానికి గంటల తరబడి నిలబడటం కనీసం వారు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకపోవడం బాధాకరమని అన్నారు అదే విధంగా ప్రజలకు అత్యంత అవసరమైన వైద్య పరికరం సిటీ స్కాన్ అమర్చి నెలలు గడుస్తున్నా ఇంత వరకు ప్రారంభించకపోవడం దురదృష్టకరమని గండ్ర అన్నారు ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజానర్సింహాని కోరుతున్నామని అర్బటాలతో ప్రారంబోత్సవాలు చేయడం కాదని ఒక్క రివ్యూ పెడితె వంద సమస్యలు పరిష్కారం అవుతాయని గుర్తు చేశారు.అదే విధంగా మన జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి పై దృష్టి సారించి లోపాలను సరిచేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.అదే విధంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నెలకు ఒకసారయిన ఆస్పత్రి తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని గండ్ర విజ్ఞప్తి చేశారు.

# రక్త దానం చేస్తే ఒకరికి ప్రాణం పోసినట్టే

## ఈస్ట్ జోన్ డి.సి.పి అంకిత్ కుమార్

నర్సంపేట అక్టోబర్ 27మేజర్ న్యూస్ (సూర్య): రక్తదానం చేయండి. ప్రాణా దాతలుగా మారండి అని ఈస్ట్ జోన్ డి.సి.పి అంకిత్ కుమార్ అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమ వారం రోజు నర్సంపేట డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ సిటిజన్ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధి గా పాల్గొన్న డీసీపీ అంకిత్ కుమార్ ఈ సందర్బంగా ఆయ మాట్లాడుతూ, ఎలాంటి అపోహలు లేకుండా రక్తదానం లో యువత ముందుండాలని పిలుపు నిచ్చారు.18 సంవత్సరాలు నిండినవారు రక్తదానం చేయవచ్చన్నారు. ఉత్సాహంగా రక్త దానం చేయడానికి ముందుకు వచ్చిన యువకులను, విద్యార్థులను,ఆటో కార్మికులను,మున్సి పాలిటీ కార్మికులను అభినందించారు. రాజశేఖర్ అభినందించిన డి.సి.పి28 వ సారి రక్తదానం చేసినఏ.యస్.అర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ ను ఈ సందర్బంగా అభినందించారు.కార్యక్రమం లో ఏసిపి రవీందర్ రెడ్డి,టౌన్ సీఐ రఘుపతిరెడ్డి,యస్.ఐ అరుణ్ కుమార్,మండలలా యస్. ఐ లు,సి.ఐ లు పోలీసు లు పెండం రామానంద్,పంజాల రాజు గౌడ్, విద్యార్థులు, యువకులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.






# సూర్య వార్త కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటాం

## మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబా బాద్ మున్సిపాలిటీ కార్యాల యం లో మహబూబాబాద్ ఎమ్మె ల్యే ఆదేశాల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై మున్సిపల్ పరిధిలోని కిరాణా వర్తక సంఘం వారు మరియు హోటల్స్ అసోసి యేషన్ వారు, నాన్ వెజ్ వ్యాపారులతో మున్సిపల్ కమీషనర్ టీ రాజేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని రాబోయే భవిష్యత్ తరాలకు హాని కలిగించే ప్రమాదం ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించిన 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను నిషేధించి జూట్ బ్యాగులను వినియోగించాలని కోరారు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే జరిమానాలు విధించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్ గారు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతి, కిరాణా వర్తక సంఘం సభ్యులు మరియు వ్యాపారులు పాల్గొన్నారు.




# సమస్యలను త్వరగా పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ బె న్న లోమ్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి అక్టోబర్ 27, మేజర్ న్యూస్: వివిధ సమస్యల పై ప్రజలు ఇచ్చే వినతులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బెన్న లోమ్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తులలో ఎలాంటి పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్ కి మొత్తం 71 దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ట్రైనింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తేజస్విని, ఆర్డిఓ గోపిరామ్, డిఆర్డిఓ వసంత, కలెక్టరేట్ ఏవో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# భారీ వర్షం సూచనలు ఉన్నందున అధికారులు ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలి

**పంట, ప్రాణ, ఆస్తి నష్టం కాకుండా రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అధికారులతో టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య): రానున్న రెండు రోజుల్లో రాష్ట్ర వాతావరణ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతులు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ వ్యవసాయ, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, సంబంధిత అని విభాగాల అధికారులతో టెలిఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వరకు వచ్చిన ధాన్యాన్ని నష్టం కాకుండా తరలింపు లేదా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ముందస్తుగా టార్పాలిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని, రైతులకు క్షేత్రస్థాయి ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.ఇప్పటికే జిల్లాలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ను యాక్టివ్ చేయాలని సిబ్బందిని నిత్య అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రధాన కార్య స్థానంలోనే ఉంటూ రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద స్థాయిలో ఉండే చెరువులు, కుంటలు, వాగులు, వద్ద పరిస్థితిలో నిత్యం గమనిస్తూ ఉండాలని కోరారు.ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ ధాన్యం, పత్తి, తదితర పంటలు, ఆస్తి నష్టం ప్రాణ నష్టం, జరగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, అన్ని విభాగాలు అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులను స్మరిస్తూ క్యాండిల్ ర్యాలీ



జనగామ టౌన్ అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : జనగామ పట్టణంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సోమవారం జనగామ పట్టణ నెహ్రూ పార్క్ నుండి ఆర్టిసి చౌరస్తా అమరవీరుల స్తూపం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పోలీసు అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమాలో డిసిపి రాజమహేంద్ర నాయక్ ఏ సి పి పండరి చేతన్ సీఐ సత్యనారాయణ ఎస్సైలు రాజేష్ చెన్నకేశవులు భరత్ రాజన్ బాబు నర్సయ్య మరియు కానిస్టేబుల్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు

**67 మద్యం షాపులకు డ్రా తీసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ , అక్టోబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలోని 67 మద్యం షాపులకు లాటరీ డ్రా ను సోమవారం తీశారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు మద్యం షాపుల కేటాయింపునకు సంబంధించి లాటరీ డ్రాను తీసేందుకు ఏర్పాట్లు చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హాజరై డ్రా తీశారు. 67 మద్యం షాపులకు గాను 3175 దరఖాస్తులు రాగా లాటరీ పద్ధతిన డ్రా ను తీశారు. ఒక్కో మద్యం దుకాణానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ డ్రా తీసి సంబంధిత నెంబర్ ను ప్రకటించారు. మద్యం షాపుల కేటాయింపునకు సంబంధించి లాటరీ పద్ధతిన డ్రా లో కేటాయించబడిన అభ్యర్థికి కేటాయింపు పత్రం ఎక్సైజ్ అధికారులు అందజేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ సిఐలు,ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 27, మేజర్ న్యూస్: రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతోవరి ధాన్యం,పత్తి కొనుగోలు, అకాల వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను తీవ్రత అధికంగా ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ ప్రక్రియ నిలిపి వేయాలని, హార్వెస్టింగ్ చేసిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేయడం జరుగుతుందని, ఈ





యాప్ లో కౌలు రైతులు కూడా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి రైతులు తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని, తేమ శాతాన్ని పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. సరిహద్దు జిల్లాల వారు అప్రమత్తంగా ఉండాలని, బయట రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం, సోయాబీన్, కందులు, పెసలు అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించాలన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలను కవర్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు చర్యలు చేపట్టాలని, కపాస్ కిసాన్ యాప్ లో రైతుల వివరాలు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. వీసీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ బె న్షలోమ్, డి ఆర్ డి ఓ వసంత, డీఏవో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# వరాలు ఇచ్చే మైసమ్మ కు వసతులు కరువు



తొర్రూర్,అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ కేంద్రానికి ఆమడ దూరంలో పత్తేపురం గ్రామ శివారులో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారికి పక్కన బాల మైసమ్మ దేవాలయం కొలువై ఉంది. 1962 సంవత్సరంలో బాల మైసమ్మ ప్రత్యక్షమైందని ఆనాటి నుండి నేటి వరకు దేవతకు, నిత్యం పూజలు కొనసాగిస్తున్నారు. కోరి మొక్కిన భక్తులకు కొంగుబంగారమయే విధంగా మైసమ్మ ఆశీర్వదిస్తదని భక్తజన నమ్మకం, సుమారు చుట్టుపక్కల 40 నుండి 50 గ్రామాలకు పై బడే భక్తులు వస్తూ పోతుంటారని, దానితోపాటు నెక్కొండ నర్సంపేట భద్రాచలం వర్ధన్నపేట ఆయా ప్రాంతాల నుండి కూడా మైసమ్మ దర్శనం కోసం భక్తులు వస్తారని వినికిడి. ప్రతి దసరా పండగ నాడు, ఆర్టీసీకి అప్పగించిన అద్దె బస్సులు 30 పైగానే మైసమ్మ తల్లి పూజకు ఇక్కడికి రావడం జరుగుతుందని, నూతన వాహన షోరూమ్ లా యాజమాన్యాలు వాహనదారులు కూడా కోకొల్లలుగా ఇక్కడ పూజలు చేయించుకుంటారని స్థానికులు చెప్పుకొస్తున్నారు.

**వందల సంఖ్యలో భక్తులు వసతులు లేక ఇక్కట్లు**

**పత్తేపురం గ్రామ శివారులో బాల మైసమ్మ ఆలయం తీరు**

**నిత్యం పూజలు, నిలువెత్తు సమస్యలు**

**బాల మైసమ్మ గుడి అభివృద్ధికి, నోచుకోని వైనం**

**గత పాలకుల నిర్లక్ష్యం నీలి నీడలు, ప్రస్తుత పాలకులపై అభివృద్ధి ఆశలు**

**బాల మైసమ్మ గుడి అభివృద్ధికి నూతన ప్రభుత్వం దృష్టిసరించాలని కోరుతున్న భక్తులు**




వందలాదిగా భక్తులు మైసమ్మ దర్శనానికి వస్తున్న, మౌలిక వసతులు లేకపోవడంతో భక్తులు ఇక్కట్లు పడడం శోచనీ అంశంగా మారింది. బాల




మైసమ్మ ప్రత్యక్షమై సుమారు 83 సంవత్సరాలు గడిచిన, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న తీరుగా భక్తుల బాధలు ఇక్కడ కనిపించడం విశేషం. నిత్యం భక్తుల బాధలు తీర్చే మైసమ్మకు భద్రత మౌలిక వసతుల బాధలు తప్పటలేదని భక్తజనం నివ్వరపోతున్నారు. గతంలో గుడి నిర్మాణానికి, దాత సహకారంతో నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ చేయడం జరిగిందని, దేవాలయం పూజార్లు చెప్పుకొస్తున్నారు. దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం లేకపోవడంతో, గుడికి రక్షణ కరువైందని, నిత్యం పూజలకు వచ్చే భక్త జనానికి స్థానమాచరించాలంటే గదులు లేకపోవడం పండగ జరపాలంటే వంట గదులు వసతులు లేకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురికాక తప్పడం లేదని భక్తులు చెప్పడం విశేషం. తొర్రూరు పట్టణ కేంద్రానికి సమీపంలో ఆలయం ఉన్న గత పాలకుల నిర్లక్ష్య నీలి నీడలతో, మిగిలిందని ప్రస్తుత ప్రభుత్వమైన గుడి అభివృద్ధికి సహకరిస్తుందని ఆశలతో ఎదురు చూస్తున్నామని గుడి పూజారులు భక్తజనం ఆకాంక్షిస్తున్నారు. కావున బాల మైసమ్మ దేవాలయం అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ స్పందించి దేవాలయ అభివృద్ధికి సహకరించి మౌలిక వసతులు కల్పించాలని స్థానిక భక్తులు కోరుతున్నారు.






## భక్తి సేవ సాంస్కృతిక పరంపరల ప్రతీకగా బుగులోని బ్రహ్మోత్సవాలు

### జాతర గోడ పత్రిక(వాల్ పోస్టర్) ఆవిష్కరణలో

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### రూ.2 కోట్ల నిధులతో భక్తులకు సకల సౌకర్యాలు

రేగొండ, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): భక్తి, సేవ, సాంస్కృతిక పరంపరలను ప్రతిబింబించే బుగులోని జాతర ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో వచ్చే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరగబోయే శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవములు (జాతర)-2025 గోడ పత్రిక(వాల్ పోస్టర్)ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం భక్తి భరిత వాతావరణంలో జాతర ఉత్సవాలు జరుగుతున్నాయని, ఈసారి మరింత విశాలంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులు కేటాయించిందని, ఆ నిధులతో జరిగే పనులు పూర్తి దశకు చేరుకున్నాయని చెప్పారు. వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవో బిళ్ళ శ్రీనివాస్, జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, అర్చకులు కూర్మచలం వెంకటేశ్వర్లు, పాపారావు, గుండ్ల శంకర్, గంగాధరి తిరుపతి, సందీప్, గట్టు శ్రీనివాస్, రాజు, నిమ్మల విజేందర్, కట్ల మధుసుదన్ రెడ్డి, ఆకుతోట తిరుపతి, చిగురు మామిడి కుమార స్వామి, సాభీర్ అలీ, తిరుపతి, ఉపేందర్, బాపన్న, శ్రీనివాస్, నర్సయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





## ఆలయ ప్రహరి గోడ నిర్మాణానికి

## రూ.3లక్షల విరాళం



గీసుగొండ అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొమ్మాల గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఆలయ ప్రహరి గోడ నిర్మాణానికి ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి రూ.3 లక్షలు సహాయం చేశారు.ఈ సందర్భంగా ఆలయం చుట్టూ ఏర్పాటు చేయనున్న ప్రహరీ గోడ నిర్మాణానికి అల్లం మర్రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరగోని రాజ్కుమార్,రడం భరత్,స్థానికులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## డిఆర్డిఏ పిడి రామ్ రెడ్డి

రాయపర్తి,అక్టోబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈవో డిఆర్డిఏ ఇన్చార్జి పిడి రామ్ రెడ్డి రైతులను కోరారు. సోమవారం మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో కొలను పల్లి, కొండూరు, రాయపర్తి, మైలారం లో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు,మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి తో కలిసి జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా పిడి రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ పంటను అమ్ముకొని గిట్టుబాటు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని అన్నారు.కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం మండలంలోని మొరిపిరాల క్రాస్ రోడ్డు వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అగ్రోటెక్ కాటన్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రంలో ఇల్లంద వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్యతో కలిసి ఆయన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సీసీఐ నిబంధనలకు లోబడి రైతులు సద్వినియోగం



చేసుకోవాలని వారు కోరారు రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ డి.కిష్టయ్య,డీఎం సివిల్ సప్లయస్ బి.సంధ్యారాణి,డీపీఎం దాసు,తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్,ఎంపీడీవో జి కిషన్, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం ఏపీఎం రవీందర్, ఏ ఈ ఓ లు సాయి రాజేష్ పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మన్ టి కృష్ణమాచార్యులు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య, నాయకులు ఆకుల సురేందర్ రావు,మాచర్ల ప్రభాకర్,పెండ్లి మహేందర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చిర్ర మల్లయ్య, ఉల్లేంగుల నర్సయ్య, ఉల్లెంగుల యాదగిరి చెవ్వ కాశీనాథం,ఎండి నయీమ్, పాల్వంచ కోటేశ్వర్, కాంచనపల్లి వనజ రాణి గుగులోత్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.






# కుల సంఘాలకు సామాజిక లక్ష్యం ఉంది

## పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ అప్పలరావుపేట సంఘానికి అభినందన

నెక్కొండ అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య):కుల సంఘాల ఏర్పాటు కావడం వెనుక విస్తృతమైన సామాజిక లక్ష్యం ఉందని, అది అన్ని కుల సంఘాల నాయకులు గ్రహించాలని పెరిక (పురగిరి క్షత్రియ) కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గటిక విజయ్ కుమార్ అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారిలో సహజంగానే తక్కువ వారమనే ఆత్మన్యూనతా భావన ఉంటుందని, తమ రాత ఇంతే అనే నిర్లిప్త ధోరణి ఉంటుందని, అలాంటి వారిలో ఆత్మస్థయిర్యం నింపి ముందుకు నడిపించాల్సిన బాధ్యత కుల సంఘాలపై ఉందన్నారు. ఏ కులం కూడా మరో కులం కన్నా తక్కువా కాదు, ఎక్కువా కాదు, అంతా సమానమే అనే సమభావన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పెరిక కుల సంఘానికి కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన విజయ్ కుమార్ ను అప్పలరావు పేట పెరిక కుల సంఘం నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విజయ్ కుమార్ మాట్లాడారు. ప్రతీ కులంలోని పేదలు, నిస్సహాయులను ఆ కులంలో ఎదిగిన వారు ఆదుకోగలిగితే, సమాజంలోని బలహీన వర్గాలన్నీ తప్పక వృద్ధిలోకి వస్తాయని స్పష్టం చేశారు. ఒక కులం మరో కులానికి పోటీ అనే భావనతో కాకుండా, ఒక కులం మరో కులానికి అండగా మారే వాతావరణం కల్పించాల్సిన బాధ్యత కూడా కుల సంఘాల నాయకులపై ఉంటుందని చెప్పారు. ప్రతీ కులంలో సామాజిక స్పృహ కలిగిన వారు, తమ కులంలోని ఇతరులకు చేయూత అందివ్వాలని, అప్పుడు అన్ని కులాల్లోని అందరు నిస్సహాయులకు అవసరమైన సాయం అందుతుందని, తద్వారా సమసమాజ నిర్మాణం సాధ్యమని చెప్పారు. రాష్ట్ర పెరిక సంఘం తమ కులంలోని పేదలు, నిస్సహాయుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో 50 సంవత్సరాల నుంచి పెరిక హాస్టల్ నిర్వహిస్తున్నామని, ప్రతీ ఏటా వంద మంది పేద పిల్లలకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్ వచ్చి చదువుకోవడానికి బాలికలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వేలాది రూపాయల ప్రైవేటు హాస్టల్ ఖర్చులు భరించలేకపోతున్నారన్నారు. అందుకే త్వరలోనే ఎల్.బి. నగర్ లో పెరిక లేడీస్ హాస్టల్ కూడా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. పెరిక కులస్తులు నడిపే హాస్టళ్లలో 5 శాతం సీట్లను ఇతర వెనుకబడిన తరగతుల పిల్లలకు కేటాయిస్తున్నామని వెల్లడించారు. పెళ్లిళ్లు, విదేశాలకు వెళ్లేందుకు తగిన ఆర్థిక సాయం అందిస్తున్నామని, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయే వారిని సంక్షేమ సమితి ద్వారా ఆదుకుంటున్నామని వివరించారు. కులస్తుల్లో అవసరమైన వారికి సాయం అందిస్తూనే, ఇతర కులస్తులతో కలిసి సామాజిక పరివర్తన కోసం పని చేస్తున్నామని చెప్పారు. పూర్తిగా కులస్తుల చందాలతోనే కోకాపేటలో పెరిక ఆత్మగౌరవ భవనం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. నెక్కొండ మండలం అప్పలరావు పేట గ్రామానికి చెందిన పెరిక సంఘం కూడా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని అభినందించారు. 30 లక్షల రూపాయల మూల నిధితో అవసరమైన వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నారని, ఎవరైనా మరణిస్తే కుల సంఘం తరుపునే అంత్యక్రియలు చేస్తున్నారని, త్వరలోనే గ్రామంలో పెరిక భవన్ నిర్మించుకుని కార్యక్రమాలను విస్తరించుకోబోతున్నారని చెప్పారు. పెరిక కులస్తులు గ్రామంలోని మిగతా కులాలన్నింటినీ కలుపుకుని పోతూ, ప్రజాప్రతినిధులుగా ఎన్నిక అవుతున్నారని, గ్రామాభివృద్ధికి పాటు పడుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డె సురేష్, సంఘం నిర్వాహకులు వడ్డే వెంకటేశ్వర్లు, బరుపాటి రాజు, వడ్డే మనోహర్, ముత్తినేని వెంకన్న , బందు జనార్ధన్, ముత్తినేని రాజు , వడ్డే రమేశ్, తిప్పని రమేశ్, తిప్పని సుభాష్, దోడ సతీష్, మురహరిశెట్టి కరుణాకర్, ముత్తినేని వెంకన్న , నలిమెల రవి, ముత్తినేని రాజు పాల్గొన్నారు.





## తాడ్వాయి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన తేజ

### గ్రూప్ వన్ లో ఎంపికై ఎంపీడీవో గా బాధ్యతలు



తాడ్వాయి అక్టోబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య) :మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) గా తేజ సోమవా రం బాధ్యతలను స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపికై అధికారికంగా ఈనెల 13న తేజ నియామక ఉత్తర్వులు తీసుకున్నారు. అనం తరం శిక్షణ పూర్తి చేసుకొని సోమ వారం విధుల్లో చేరారు.నూతనం గా విధుల్లో చేరిన ఎంపీడీవోను ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికి అనంతరం శాలువలతో సన్మానించి పూలబోకేలు అందించి స్వాగతం పలికారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో సుమన వాణి రిలీవ్ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్లు జెసిబి పట్టివేత



వెంకటాపురం నూగురు, అక్టోబర్ 27 సూర్య మెజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం చొక్కాల గోదావరి పాయ వద్ద ఎటువంటి



అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందిన వెంటనే రెవెన్యూ అధికారులు సోమవారం దాడులు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా 6 ట్రాక్టర్లు, ఇసుకను లోడ్ చేస్తున్న ఒక జెసిబిని స్వాధీనం చేసుకు న్నారు వాటిని మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగింది. ఈ వాహన యజమానులపై కేసులు నమోదు చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలియజేయడం జరిగింది.



# ధర్మసాగర్, వేలేరు లను రాజవరం సీసీఐకి అనుసంధానం చేయాలి

**వడ్లు,మక్కలు, పత్తిని మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**పత్తి కొనుగోలులో రైతులకు అనుకూలమైన పద్ధతులనే పాటించాలి**

**రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**మాజీ ఊయముఖ్య మంత్రి,స్టేషన్ ఘనపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్), అక్టోబర్ 27,మేజర్ న్యూస్(సూర్య):ధర్మ సాగర్ ,వేలేరు మండలాల రైతులకు ఇబ్బందులు కలుగకుండా పత్తిని కొనుగోలు చేయడానికి ధర్మసాగర్,వేలేరు మండలాలను రాజవరం గ్రామ సీసీఐ కొనుగో లు కేంద్రానికి అనుసంధానం చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులకు సూచించారు.స్టేషన్ ఘన పూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని చిల్పూర్ మండలం రాజవరం గ్రామం లోని సిరి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రా న్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూరైతులు నష్టపోకుండా వారు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేస్తుందన్నారు.పత్తి కొనుగోలులో రైతుల కు అనుకూలంగా ఉండే పద్ధతులనే పాటించాలని సిసిఐ అధికారులకు సూచించారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండాలని తెలిపారు. రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని అన్నారు. 8శాతం తేమ ఉండే విధంగా పత్తిని అరబెట్టుకొని తీసుకురావాలని అప్పుడే కనీస మద్దతు ధర 8,110 రూపాయలు అందుతుందని పేర్కొన్నారు. కొనుగోలు






కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లు, పంట తడవకుండా సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో ఉండే విధంగా చూడాలని మిల్లు యజమానులకు, సిసిఐ అధికారులకు సూచించా రు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే వ్యాపారుల వద్ద రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రైతులు పండించిన వరి ధాన్యం, మక్కలు పత్తి పంటలను స్వయంగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధర అందిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే పంటను విక్రయించాలని సూచించారు. ఈ సంవత్సరం కాటన్ కు మద్దతు ధర పెరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తుందని త్వరలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులకు అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం, మద్దతు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఆర్డీవో డిఎస్ వెంకన్న,డీఏవో వసంత సుగుణా,జిల్లా మార్కెటింగ్ అధికారి బి. నరేంద్ర, తహసీల్దార్ విజయ్ కుమార్,ఏవో నజిరుద్దీన్,మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్, చిల్పూర్, స్టేషన్ ఘనపూర్ మండలాధ్యక్షులు గడ్డమీది సురేష్,జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు మాచర్ల కుమారస్వామి,నీల వెంకటేశ్వర్లు, నాయకులు ఏడవెల్లి మల్లారెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు,ఎడ్ల యాదగిరి,తాళ్లపల్లి సమ్మయ్య,జక్కుల రాజయ్య,సూరయ్య,జిన్నింగ్ మిల్ యజమానులు వెంకన్న,సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో టీయూడబ్ల్యూజే ఘన విజయం

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సంబురాలు

హనుమకొండ , అక్టోబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: ఎంతో ప్రతిష్టాత్మకంగా, హోరా హోరీగా జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో టీయుడ బ్ల్యూజే మద్దతుతో పోటీ చేసిన ఫ్రెండ్స్ ప్యానెల్ అఖండ మెజారిటీతో ఘన విజయం సాధించింది. దీంతో హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగ రాజు ఆధ్వర్యంలో సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు సంబురాలు జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని హైదరాబాద్ లో ఐజేయూ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మీడియా అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, టీయూడబ్లయూజే రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శు లు విరాహత్ అలీ, రానాంరాయణల నాయకత్వానికి దక్కిన గౌరవమని కొనియాడారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఐజేయూ ఘన విజయానికి ఎంతో కృషి చేసి ప్యానల్ ను గెలిపించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్





ఎన్నికల్లో విషసర్పాలన్నీ ఏకమై, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, చారిత్రాత్మక తీర్పుతో చెంపపెట్టు లాంటి సమాధానం చెప్పి, ఫ్రెండ్స్ ప్యానెల్ మొత్తాన్ని అనూహ్య మెజారిటీతో గెలిపించిన హైదరాబాద్ జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. టీయూడబ్ల్యూజే పట్ల ఉన్న విశ్వాసాన్ని, అభిమానాన్ని చాటుకున్న హైదరాబాద్ జర్నలిస్టులకు వారు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యుల విశ్వాసాన్ని వమ్ముచేయకుండా, వారి రుణాన్ని తీర్చుకోడానికి నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పెండెం వేణుమాధవ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పివి. మదన్ మోహన్, గడ్డం కేశవమూర్తి, పిన్నా శివ కుమార్, యూనియన్ నాయకులు కెంచ కుమారస్వామి, మాదం రజినీకుమార్, డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, సాయిరాం, యాంసాని శ్రీనివాస్, మంచాల రాజు, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, రామ్మోహన్, సంపతి ప్రభాకర్, తాండూరి గోపి, కొమ్మాలు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీడికల్ బ్రహ్మోత్సవాల పనుల పరిశీలన



- కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు శివ కుమార్

లింగాలఘణపురం అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ మండల కేంద్రంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు శివకుమార్ జీడికల్ గ్రామం లోని శ్రీరామచంద్ర స్వామి వారి దేవస్థానం దగ్గర జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పిఆర్ డిఇ తో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సంధర్భంగా మాట్లడుతూ జిడికల్ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందీ రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి,జనగామ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్,బిట్ల బాబు,నాగారం గ్రామ మాజీ సర్పంచ్ బోట్ల భాస్కర్,జీడికల్ గ్రామశాఖ అధ్యక్షులు కొండబోయిన రాజు,ఎంపెల్లి ప్రభాకర్ రెడ్డి,దేవస్థానం డైరెక్టర్లు శ్రీధర్ రెడ్డి,వెంకటేష్,వెంకన్న, సంపత్, కొండబోయిన మహేష్,శాపురం నరేష్, కొండబోయిన రమేష్, ఐలేష్,బీరం లక్ష్మరెడ్డి, నర్సయ్య, పరకాల కృష్ణ,సోషల్ మీడియా మండల కన్వీనర్ దేవరాయ రాజు,క్రాంతి,గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యేల హడావుడి తప్పదాయే

- ఉప్పుగల్లు పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్లు పూర్తి కాదాయే
- రైతుల ఆశలు అడి ఆశలుగా మిగిలిపాయే
- రిజర్వాయర్లు పూర్తి చేసి సాగునీరు అందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం
- నిధులు కేటాయించి రిజర్వాయర్లు తక్షణమే పూర్తి చేయాలి
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేత
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్

పాలకుర్తి అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : గత 16 సంవత్సరాల నుండి జఫర్గడ్ మండలం ఉప్పుగల్లు గ్రామం వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్ పాలకుర్తి మండలం పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్లు పనులు పూర్తి అవుతున్నాయని ఎమ్మెల్యేల హడావుడి తప్ప రైతులకు ఒరిగింది శూన్యమని కాబట్టి నిధులు కేటాయించి రిజర్వాయర్లను తక్షణమే పూర్తి చేసి యాసంగి పంటకు రైతులకు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యచందు నాయక్ డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కి జనగామ జిల్లాలోని ఉప్పుగల్లు పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్లను తక్షణమే పూర్తి చేయాలని అదేవిధంగా ప్రధాన కాలువలను పారకం కాలువలను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని అన్నారు. గత 16 సంవత్సరాల నుండి ఈ మూడు రిజర్వాయర్లు నిర్మాణం కొరకు భూ సేకరణ చేపట్టారని ఆ సందర్భంలో అతి తక్కువ ధరలకు రైతులు భూములను రిజర్వాయర్ నిర్మాణం కొరకు ఇస్తే మా జీవితాల్లో మార్పు వస్తుందని సాగునీరు అందుతుందని ఆశతో భూములు ఇచ్చారని కానీ నేటికీ పూర్తి చేయకపోవడం పాలకుల నిర్లక్ష్యం పూర్తిగా కనబడుతున్నదని కాబట్టి నిధులు కేటాయించాలని ముఖ్యంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, గత 16 సంవత్సరాల నుండి రిజర్వాయర్ పనులు పూర్తి చేయకపోవడం వల్ల రిజర్వాయర్ల పరిధిలో పారకంలో ఉన్న వేల ఎకరాల భూములు పడవబడి దిక్కుతోచని పరిస్థితిలో బిక్కుబిక్కుమంటూ రైతులు బతుకు జీవుడా అంటూ కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. రిజర్వాయర్ పారకం కింద పడావు బడి ఉన్న వ్యవసాయ భూముల రైతులకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి, రిజర్వాయర్లు పూర్తి చేయకపోతే రైతుల భూములు రైతులకు అప్పగించాలి లేదా రైతులందరితో ట్రిబ్యునల్ ను ఆశ్రయిస్తామనీ, ప్రభుత్వానికి కనువిప్పు కలగకపోతే ఈ మూడు రిజర్వాయర్ల పరిధిలో రైతులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య,మంగ బీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య, బచ్చు శ్రీలత, నాయకులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# కట్ల నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పి చైర్ పర్సన్



నర్సింహుల పేట అక్టోబర్ 27 సూర్య మేజర్ న్యూస్. మండలంలోని నర్సింహాపురం బంజార గ్రామ బిఆర్ఎస్ నాయకులు కట్ల నాగేశ్వరావు తల్లి కట్ల సోమక్క ఆదివారం మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ మేరుగు సత్యనారాయణ గౌడ్ వారివెంట లావుడ్యా ఉదయ్,ఫకిరతండా మాజీ సర్పంచ్ భూక్యా శంకర్, బిఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కట్ల పాపారావు, సొసైటీ అధ్యక్షులు గంగారాబోయిన వెంకన్న,నిమ్మరబోయిన బిక్షం, గుగులోత్ రవీందర్, బంజార మాజీ ఉపసర్పంచ్ మారపంగు వెంకన్న, కేతాయ్య,రమేష్,వీరన్న, శ్రీను, బిఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధ మారపంగు వీరన్న తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి విద్యార్థుల చేయూత



ఇనుగుర్తి, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవలే ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆలకుంట్ల రాజు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకోని మరణించగా అతనితో కలిసి పదవ తరగతి చదువుకున్న తోటి విద్యార్థులు విషయం తెలుసుకొని సోమవారం దశదినకర్మ సందర్భంగా మృతుడి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. 2013-2014 పదవ తరగతి బ్యాచ్ తరుపున 11,000/- రూపాయల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ యాకుబ్ పాషా, జాటోత్ సంతోష్, ఆవుల రవిచంద్ర, గుండ్రపల్లి సాయికుమార్, గుండ్రపల్లి రాకేష్ పాల్గొన్నారు.

# గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయాలి

- నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ



పాలకుర్తి అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ పాలకుర్తి మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జనగామ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీల్ మాదిగ మాట్లాడుతూ ఈ దాడి జరిగి నేటికీ 20 రోజులు అవుతుంది ఇంత వరకు అరెస్టు చేయలేదు ముఖ్యంగా దళితులు ఉన్నత స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాలకు గిట్టడం లేదు. అందుకే ఈ దాడికి పాల్పడ్డారు ఇది చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదు యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించు కుంటామని ఆయన అన్నారు. అన్నిటికన్నా భారత రాజ్యాంగ మీద దాడి జరుగుతుంది ఈ ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు తక్షణమే ఢిల్లీ ప్రభుత్వం రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలని నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన కు పాలకుర్తి మండలంలో అన్ని గ్రామాల నుంచి ప్రజలను చైతన్యం చేసి వాహనాలు ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ తరలివచ్చి విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయ కులు చెరుపెల్లి యాదగిరి స్వామి మాదిగ, దండు రామచంద్రు మాదిగ, జలగం నరేష్ మాదిగ,మారపల్లి లింగయ్య, అభిర్ ప్రవీణ్, గడ్డం రాజు, సురేందర్, నాగయ్య, ఎల్లయ్య, నాగరాజు,వాసు, వెంకన్న పాల్గొన్నారు.

# బి అండ్ జి హ్యూమన్ రైట్స్ సంఘం సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీగా మద్దిరాల వీరస్వామి







దంతాలపల్లి,అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): బి అండ్ జి హ్యూమన్ రైట్స్ సంఘం సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ గా మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన మద్దిరాల వీరస్వామిని నియమించినట్లు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి అండ్ జి మానవ హక్కులు మరియు అవినీతి నిరోధక సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షులు భయపనేని వెంకటేశ్వర్లు,జాతీయ వైస్ చైర్మన్ రావులపల్లి తిరుపతయ్య,జాతీయ ప్రధాన కార్యదర్శి పొదిలి పవన్‌కుమార్ లు తనపై నమ్మకంతో సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీగా నియమించినట్లు తెలిపారు. పేదల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం సంస్థ చేస్తున్న కార్యక్రమాలలో విద్యావంతులు మేధావులు భాగస్వాములు కావాలని కోరారు. భారత రాజ్యాంగ చట్టాలకు అనుగుణంగా రాజీలేని పోరాటాలు చేస్తూ పేదల కష్టాలను, సమస్యలను తీర్చుటకు పని చేస్తామని,మంచిని పెంచి మానవత్వాన్ని పంచే కార్యక్రమాలను చేపడతామన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలుపుతున్నట్లు,సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీగా నియామకం బాధ్యతలను పెంచిందని, సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ పేదల హక్కుల పరిరక్షణకై పనిచేస్తానని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



పాలకుర్తి అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పెండం యాదమ్మ ఈ నెల 18 వ తేదీన అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య సోమవారం యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మృతురాలి కూతురు కవిత, అల్లుళ్లు చిలుకమారి ఉప్పలయ్య, చిలుకమారి అంజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని నాగన్న, బైరు భార్గవ్, (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, అనుముల అంజీరావు, జీడి నిరంజన్, జీడి నాగరాజు, కమ్మగాని కుమార్, నాగన్న, శేఖర్ పాల్గొన్నారు.

## రైతులు యంత్రీకరణ కోసం ఈనెల 30 లోపు దరఖాస్తు చేసుకోండి

### - మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్



గూడూరు అక్టోబర్ 27 మేజర్ న్యూస్( సూర్య): రైతులు యంత్రి కరణ కోసం ఈనెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు సోమవారం రోజున ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గూడూరు మండలం రైతులు వ్యవసాయ పనిముట్లు కోసం మీ క్లస్టర్ రైతు వేదిక లో దరఖాస్తు చేసుకోవాలని బ్యాటిరి స్ప్రేయర్ 158, పవర్ స్ప్రేయర్ 29, ట్రాక్టర్ పని ముట్లు, సీడ్ కం పెట్రీ డ్రిల్ 2 ,రోటోవేటర్ 11, బ్రష్ కటర్స్ 2, పవర్ వీడర్లు 1, మరియు స్ట్రా బేలర్ 2 కావలిసిన రైతులు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సంప్రదించాలని ఎస్సీ,ఎస్టీ రైతులకు జనరల్ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ ఇతరులకు 40 శాతం సబ్సిడీ ఉంటుం దని అప్లికేషన్ తీసుకోవటం చివరి తేది ఈ నెల 30.10.2025 లోపు దర ఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను అప్లికేషన్ ఫారం తో పాటు రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ ఇతర అవసరమైన పత్రాలు తీసుకొని కలవాలని ఆయన అన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



భీమదేవరపల్లి, అక్టోబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్, మల్లారం గ్రామాల్లో ముల్కనూర్ సొసైటీ ఆధ్వర్యంలో వడ్లు, పత్తి కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సకాలంలో పంటను సమర్పించి ప్రభుత్వ నిర్దేశిత మద్దతు ధర ప్రయోజనం పొందాలని సూచించారు. ముల్కనూర్ సొసైటీ సహకార రంగంలో ఆదర్శంగా నిలుస్తూ, వ్యవసాయాన్ని పండుగలా మలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ యం. రాంరెడ్డి, వ్యవసాయ అధికారిని పద్మ, ఏఈఓ సుమలత, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్, మిల్లు మేనేజర్ అభిలాష్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల నూతన ఎంపీడీఓగా వేదవతి



పాలకుర్తి అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల నూతన ఎంపీడీవో గా వర్కల వేదవతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కి చెందిన వేదవతి గ్రూప్-1 ఫలితాల్లో ఎంపీడీవో గా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని ఆమె అన్నారు. మండలంలోని అధికారులు అన్నీ వర్గాల ప్రజలు,నాయకులు సహకరించాలని ఆమె అన్నారు. అనంతరం మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరిడెంట్ రవీందర్,ఇంచార్జ్ ఎంపీవో వేణు మాధవ్, సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా గ్రంథాలయానికి రిటైర్డ్ ఎస్పీ నారాయణ విరాళం



భీమదేవరపల్లి, అక్టోబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): ముల్కనూర్ సాహితీ పీఠం ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజా గ్రంథాలయానికి రిటైర్డ్ ఎస్పీ నారాయణ సోమవారం నాడు లక్ష రూపాయల విరాళం అందించారు. ప్రజా గ్రంథాలయం నిర్వాహకుడు, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్‌కు ఆయన స్వయంగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ..ముల్కనూర్ సాహితీ పీఠం కవులు, సాహిత్య సేవకులను ప్రోత్సహించడం ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంచుతోందన్నారు. ప్రజా గ్రంథాలయం ద్వారా విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకోవడం, ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు సాధించడం ప్రశంసనీయమని అన్నారు. గ్రంథాలయ నిర్వాహకుల అంకిత భావాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డి, శంకర్రావు, శ్యాంసుందర్, డాక్టర్ రాజ శ్రీనివాస్, కే. సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు మాతృశ్రీ సేవా పురస్కారం అవార్డు అందుకున్న బమ్మెర కవి మాన్యపు భుజేందర్



పాలకుర్తి అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ-తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలోఖమ్మం నగర కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం రోజున జానపద, జాతీయ తెలుగు కవి సమ్మేళనం - తెలుగు మాతృశ్రీ సేవా పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన సామాజిక కవి, మాన్యపు భుజేందర్ కు నిర్వాహకులు ఆహ్వానం పంపగా భుజేందర్ జానపద జాతీయ తెలుగు కవి సమ్మేళనంలో పాల్గొని కవితా గానము చేసి తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తూ, మన తెలుగు సంస్కృతిని సంప్రదాయాలను ముందు తరానికి అందిస్తూ, తెలుగు విశిష్టలను సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుతూ, వివిధ సాహిత్య కళారంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తూ తెలుగు తేజమై వెలుగుతున్నందుకు సాహిత్యం కు అమూల్యమైన సేవలు అందిస్తున్నందుకు భుజేందర్ ను అభినందిస్తూ మాతృశ్రీ సేవా పురస్కారం, అవార్డు ఆత్మీయ జ్ఞాపిక, ప్రశంసా పత్రం, శాలువా పూలదండతో ఘనంగా సత్కరించి బహుకరించారు. ఈ జాతీయ కవి సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా సంస్థ నిర్వాహకులు డాక్టర్ యు వి రత్నం మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ ధనాశి ఉషారాణి జాతీయ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తాంబూరి దయాకర్ రెడ్డి, చైర్మన్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వీ.డి.ఎస్ ప్రసాద్ , కాంగ్రెస్ జిల్లా నాయకురాలు కొర్లపాటి అన్నపూర్ణ, అక్షిత మీడియా సీఈవో నాతరి రంజిత్, మనమే సాక్ష్యం సీఈఓ కనకపుడి నాగార్జున, లెనిన్ శ్రీనివాస్, చేబ్రోలు రామకోటేశ్వరరావు, నక్క కుమారస్వామి,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు వివిధ రాష్ట్రాల కవులు కళాకారులు జానపద గాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటను రోల్‌మోడల్ గా తీర్చిదిద్దుతాం

- బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెలంగాణ సర్కార్ లక్ష్యం
- ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 27, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రం లో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీకి రూ.59.62 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరీ చేయడాన్ని హర్షిస్తూ స్థానిక తహసీల్ కార్యాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం సలహాదారులు వేం నరేందర్రెడ్డి, ఎంపీ పోరిక బలరాంనాయక్ ఫ్లెక్సీకి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం మానుకోట మునిసిపాలిటీకి రూ.50 కోట్లు మంజూరీ చేశామని పైలాన్ కట్టి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. పట్టణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్టబడి ఉందని చెప్పారు. రూ.59.62 కోట్ల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాల్వలు, పార్కుల అభివృద్ధి, ఇండోర్ స్టేడియం నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలల మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర సర్కార్ ప్రత్యేకంగా నిధులు కేటాయిం చినట్లు తెలిపారు. మానుకోటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో నెం బర్వన్గా నిలుపుతామని చెప్పారు. తొలుత 30వ వార్డులో రూ.20 కోట్లతో చేపట్టే తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు, అభిమానులు, పాల్గొన్నారు.





# నూతన ఎంపిడిఓగా శివశంకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ





లింగాలఘణపూర్ అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలగణపురం మండల పరిషత్ కార్యాలయంలో గ్రూప్ వన్ సర్వీసెస్ ద్వారా కొత్తగా నియామకమైన కె శివశంకర్ రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అంది స్తానని అన్నారు. మండలంలోని అధి కారులు, ప్రజాప్రతినిధులు నాయకులు సహకరించాలని అన్నారు.ఈ కార్య క్రమంలో మండల పంచాయతీ అధికారి ఎన్ రఘురామకృష్ణ,మండల పరి షత్ సూపరిండెంట్ బీసీ సీతారాం, కార్యాలయ సిబ్బంది మరియు పంచా యతీ కార్యదర్శులు శాలువా కప్పి ఆహ్వానించారు. ఇంత వరకు ఎంపిడిఓగా విధులు నిర్వర్తించిన జెలెందర్ రెడ్డి నల్గొండకు బదిలీ అయ్యారు.

# ముల్కనూర్ బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాదం



భీమదేవరపల్లి, అక్టోబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ వద్ద సోమవారం ఉదయం దుర్గటన చోటుచేసుంది. బస్సు ప్రయాణికులను ఎక్కించుకొని బయలుదేరుతున్న సమయంలో అదే ప్రాంతంలో ఉన్న మోరి ఎత్తుగా ఉండటంతో, బస్సు ఫుట్ బోర్డ్ మోరిని ఢీకొని టైరు పేలింది. మోరి ఎత్తు కారణంగా తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు స్పందించకుండా బాధ్యత లేకుండా వదిలేస్తున్నారని ప్రయాణికులు ఆరోపించారు. బస్టాండ్ పరిసరాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు జిల్లా రవాణా శాఖను కోరుతున్నారు. ఈ ద్వారా ప్రజా రవాణా భద్రత దృష్ట్యా మోరి ఎత్తును తగ్గించి, ప్రమాదాలు నివారించే బాధ్యత అధికారులు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి




## - తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి,అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండల వ్యవసాయ అధికారి వాహిని ఆధ్వర్యంలో వరి ధాన్యం సేకరణ పై ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి తహసిల్దార్ సునీల్ రెడ్డి,ఎస్సై పిల్లల రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని, ధాన్యం కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు కల్పించాల్సిన సదుపాయాల పై సూచనలు చేశారు. ప్రభుత్వం ఏ-గ్రేడ్ ధాన్యాన్ని రు.2389, కామన్ గ్రేడ్ను రు.2369 కు కొనుగోలు చేస్తుందని, ధాన్యం 17 శాతం తేమశాతం మించకుండా రైతులు వడ్లను పూర్తిగా ఆరబెట్టి శు భ్రం చేసిన తర్వాత కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు.అదే విధంగా వరి కోత యంత్రాల యజమానులతో మాట్లాడుతూ కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ తప్పనిసరిగా ఆన్ లో ఉంచాలని. కోత మిషన్ యొక్క ఆర్పిఎం 19-20 కు పైగా ఉండాలి.కోత సమయంలో మిషన్ వేగం స్తిరంగా ఉంచాలి,వేగం ఎక్కువగా లేదా తక్కువగా మార్చకూడదని,మిషన్లోని సీవ్ భాగాలను క్లీనర్స్ తరచుగా శుభ్రం చేయాలని వారికి సూచించారు.అనంతరం వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నటువంటి వరి కొనుగోలు కేంద్రాల స్థలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు దీక్షిత్, శిరీషా,ఉదయ్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు, గ్రామ పాలన అధికారులు,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.





# నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఏలూరి అంజలి



నర్సింహులపేట అక్టోబర్ 27 సూర్యా మేజర్ న్యూస్ నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఏలూరి అంజలి. సోమవారం నర్సింహుల పేట ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తారని ఆమె తెలిపారు.

# రామాలయనికి కనీస సౌకర్యాలు లేవు

- రామునికి రక్షణ లేదు
- గదులు,టాయిలెట్స్ నిర్మాణ సౌకర్యాలను మరిచిన గత బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు
- 2 కోట్ల రూపాయల లో సుమారు 80 లక్షల రూపాయలు ఇచ్చింది దాతలు
- కిరాయి రూములోనే ఆలయ రథం వంట సామాగ్రి నిధులు లేక నిర్వహణకు ఇబ్బందులు
- కనీసం ఈవో కార్యాలయంకి గది కూడా లేదు.
- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి
- సిపిఐ ద్రుష్టికి తెచ్చిన భక్తులు
- సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించిన సిపిఐ ప్రతినిధి బృందం






మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 27, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పట్టణం నడిబొడ్డున గల పురాతన రామాలయం దేవాలయాన్ని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ ప్రతినిధి బృందం సందర్శించింది ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రెండు కోట్లు రూపాయలు వెచ్చించి నిర్మించిన రామాలయం సౌకర్యాల లేక ఇబ్బందుల్లో ఉందన్నారు ముఖ్యంగా రామాలయం నిర్వాణకు నిధులు ఆదాయ మార్గాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు రామాలయం ని ఊరేగించే పెట్టడానికి గదిలేక కిరాయి గదిలోనే ఉంచుతున్నారన్నారు వంట సామాగ్రి మరియు ఇతర వస్తువులను కూడా కిరాయి గదుల్లోనే ఉంచుతున్నారన్నారు నాడు టిఆర్ఎస్ పాలనలో ఆదాయం మార్గాలు వచ్చే షాపులను కూడా తీసివేసి రెండు కోట్లతో నాడు బిఆర్ఎస్ పాలకులు ఇష్టా రీతిన నిర్మించారు అందులో ఒక కోటి 20 లక్షలు మాత్రమే నాడు మంజూరు చేయగా అందులో 80 లక్షల రూపాయలు దాతలు భక్తులు ఇచ్చినవే అన్నారు ఇతర రామ మందిరంలో శ్రీరామనవమే ఉత్సవాలు ఉగాది పంచాంగం బతుకమ్మ పండుగలా కార్యక్రమాలు నిర్వహించడానికి నిధులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు కేవలం ప్రభుత్వము నుండి అయ్యగారి జీతభత్యాలు స్వీపర్ జీతభత్యాలు మాత్రమే వస్తున్నాయన్నారు నాటి టిఆర్ఎస్ ప్రజాప్రతినిధి ముందున్న డిఆర్డిఏ కార్యాలయం రామ్ మందిరానికి ఇప్పిస్తానని చెప్పి మాట తప్పి ఇప్పుడు ఆదాయ మార్గాలు లేకుండా వస్తువులు దాచుకోవడానికి రూములు లేకుండా చేశాడన్నారు కనీసం రామ్ మందిర ఈవోకు కార్యాలయం కూడా లేదన్నారు వంట సామాగ్రి మరియు ఇతర ఆభరణాలు భద్రపరచడానికి గదులు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ మంత్రి అయినటువంటి కొండా సురేఖ ప్రభుత్వం పరిశీలించి రామాలయం కు నిధులు కేటాయించి అభివృద్ధి మరియు సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ రేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వీరవెల్లి రవి చిదిరాల జ్ఞానేశ్వర్ గాదం శ్యాంప్రసాద్ యాదవ్ మంద శ్రీను నక్క నాగార్జున గెల్లు మురళి కూరాకుల పాల్ తదితరులు పాల్గొన్నారు



# హనుమాన్ మాలధారణ స్వీకరించిన భక్తులు

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 27 : బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండరామదేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు ఆధ్వర్యంలో మండలంలోని హనుమాన్ భక్తులు స్వామి వారి మాల ధారణ సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు సుదర్శన చార్యులు మాట్లాడుతు హనుమాన్ దీక్ష చేస్తూ పల్లెల్లో ఆధ్యాత్మికత వెల్లువిరుస్తుందన్నారు. ఆంజనేయ స్వామి పై భక్తి తో భక్తులు పెద్ద సంఖ్యలో దీక్ష స్వీకరిస్తున్నారన్నారు. హనుమాన్ దీక్షను భక్తులు వీలును బట్టి మండల కాలం 41 రోజులు,అర్ధ మండల కాలం 21 రోజులు,పావు మండల కాలం 11 రోజులు ఇలా మాల ధరిస్తున్నారన్నారు.

– ఆరోగ్యానికి ఎంతో మేలు దారావత్ నాగు : హనుమాన్ దీక్ష ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందనీ దారావత్ నాగు అన్నారు. చన్నీటి స్నానంతో రోగాలు దూరమవుతాయని, చెప్పులు లేకుండా నడవడంతో రక్తప్రసరణ మెరుగవుతుంది. ఏక భుక్తంతో శరీరఆకృతి మారిపోయి సాత్విక ఆహారంతో రోగాలు దరిఅ చేరవు. నేలపై నిద్రించడంతో వెన్నునొప్పి లాంటివి దూరమవుతాయి. నుదుటిపై చందనం ధరించడం ద్వారా నుదిటి మధ్యభాగంలో అతి సున్నితమైన నరాలకు చల్లదనాన్ని ఇస్తుందనీ గురు స్వామి బానోత్ నరేష్ అన్నారు.



# బయ్యారం ఎంపీడీవోగా దీపిక బాధ్యతల స్వీకరణ



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 27 : మండలంలో గతంలో ఎంపీడీవో గా పని చేసిన విజయలక్ష్మి ఖమ్మం జిల్లా కు బదిలీపై వెళ్లడంతో,ఆ స్థానంలో ఎర్రబోలు దీపిక బయ్యారం మండల ఎంపీడీవో గా బాధ్యతలను సోమవారం స్వీకరించారు. ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో రాష్ట్రంలో 682 ర్యాంకు సాధించి ఎంపీడీవో గా ఉద్యోగ నియామకం పొందారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వుల మేరకు బయ్యారం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. వీరి స్వస్థలం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మాదాపురం గ్రామానికి చెందినవారుగా తెలిపారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాజీ దళనేత అశోక్ కు మాతృవియోగం


– ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి పరామర్శ





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 27 : మండలంలోని రామచంద్రపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మాజీ దళనేత రాష్ట్ర కార్యదర్శి కుర్సం అశోక్ మాతృమూర్తి కుర్సం సోమక్క (89) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. మరణవార్త తెలుసుకున్న బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఇతర సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి కుర్సం. సోమక్క పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. మృతురాలికి ముగ్గురు కుమారులు,ఒక కూతురు సీతారాములు,ఎర్రయ్య,ఎర్రమ్మ ఉన్నట్లు తెలిపారు. మండలంలో పలువురు రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సంపత్ యాదవ్,నాయిని ఇంద్రారెడ్డి,వెంకట్రామ్,స్వామి,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ సొసైటీ శిక్షణకు వామికామ్ విద్యార్థులు



భీమదేవరపల్లి, అక్టోబర్ 27(మేజర్ న్యూస్ సూర్య) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సొసైటీకి వైకుంఠ్ మెహతా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్, పూణే (వామికామ్) నుంచి 23 మందితో కూడిన బృందం నవంబర్ 3న వారం రోజుల శిక్షణకు రాబోతోంది. అమిత్ షా మంత్రి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న కోఆపరేటివ్ ఎమర్షన్ ప్రోగ్రాం కింద పి జి డి ఎం విత్ స్పెషలైజేషన్ స్టూడెంట్స్ రైతుల దగ్గర అభిప్రాయాలు సేకరించి, పరిశీలన చేయనున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ బి. కిషోర్ తెలిపారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో అభిప్రాయాలు కీలకం అవుతాయని, దేశ వ్యాప్తంగా సహకార రంగం మునుపటి కంటే మరింత బలోపేతం కలిగించే ప్రయత్నంలో ముల్కనూర్ సొసైటీకి ఈ శిక్షణ ముఖ్యమని చెప్పారు. ఇది ముల్కనూర్ సహకార సంస్థకు ఖండాంతర కీర్తి పొందిన ఘనతను మరింత పెంపొందించనున్నదని ఆయన తెలిపారు.

# ఉచితంగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ పంపిణీ



## - మహబూబాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 27, మేజర్ న్యూస్(సూర్య): ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ, ఉచిత బ్యూటీషియన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి ఆధ్వర్యంలో స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మాట్లాడుతూ కో-ఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ మహిళలు నేర్చుకోవడానికి ఆర్థికంగా లేని వాళ్లకు మా ప్రథమ్ సంస్థల నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నాము. అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఇలాంటి శిక్షణ శిబిరాలు ఇంకా ఎన్నో నిర్వహిస్తాం, అలాగే ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శిక్షణ పొందినటువంటి మహిళలకు బ్యూటిషన్, టైలరింగ్ సర్టిఫికెట్ ప్రథమ్ కమ్యూనిటీ హెడ్ సంతోష్ కుమార్ పకల్వార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇవ్వడం సంతోషిస్తున్నాము గా ఉందని అని అన్నారు. ఈ సందర్భంగా ప్రథమ్ కమ్యూనిటీ హెడ్ సంతోష్ కుమార్ పకల్వార్ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా శిక్షణ పొందినటువంటి అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. మీరు ముందుకు వెళ్లి మంచి మంచి స్థాయిలో ఉండాలి. ఇంకా మీ మిత్రులు ఎవరైనా శిక్షణ కావాలి అనుకుంటే మాకు సంప్రదిస్తే, మంచి స్థాయిలో ఉద్యోగం చూపిస్తాము. రాష్ట్రంలో కాకుండా దేశవ్యాప్తంగా శిక్షణ పొందిన వారికి ఉద్యోగం కల్పిస్తున్నాం అని అన్నారు.






# హాలో బహుజన-ఛలో ఇందిరాపార్క్

**- నవంబర్ 1న జరిగే విశాల ధర్నా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**- బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తారా లేదా మీ కుర్చీలను ఖాళీ చేయండి**

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 27మేజర్ న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం,42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,నవంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద విశాల ధర్నా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము.ఈ కార్యక్రమాన్ని బహుజన సంఘాలు,విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ చౌరస్తాలోని గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నీర్మల రత్నం,జిల్లా ఇన్చార్జి జేరిపోతుల మల్లయ్య పాల్గొని హాలో బహుజన -ఛలో ?ఇందిరాపార్క్ అంటూ రాష్ట్రంలో జనాభా నిష్పత్తికి అనుగుణంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నాయని అన్నారు. బీసీల ఆశయాలను,ఆకాంక్షలను విస్మరించి,అధికారంలో ఉన్న పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకే బీసీలను పరిమితం చేస్తున్నాయి.ఈ రిజర్వేషన్ల అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో,బహుజనులు తమ హక్కుల కోసం వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఆనాడు బిఎస్పీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షీరామ్ మండల్ కమిషన్ రిపోర్ట్ ను తక్షణమే అమలు చేస్తారా లేదా మీ కుర్చీలను ఖాళీ చేయండి అనే నినాదంతో పోరాటం 48రోజులపాటు న్యూఢిల్లీలో భారీ ధర్నా చేయడం ద్వారా బీసీలకు 27శాతం రిజర్వేషన్స్ అమలాయ్యాయని వారు గుర్తుచేశారు.మాన్యవర్ కాన్షీరామ్ గారి స్ఫూర్తితో వారు గోంతేతినా నినాదంతోనే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించే వరకు పోరాటం చేస్తుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన రాజు ముదిరాజ్,జిల్లా ఈసీ మెంబర్ తాండ్ర లావణ్య,జనగామ నియోజకవర్గం అధ్యక్షురాలు గంధమాల నవనీత, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్,నాయకులు చిలుముల అర్జున్,తాండ్ర సిద్ధులు,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే పరకాలలో మెగా రక్తదాన శిబిరం

**- రక్తం దానం చేయండి మీ రక్త దానం మరొకరికి ప్రాణదానం అవుతుంది**

**- ఆత్మకూరు సిఐ ఆర్.సంతోష్**




ఆత్మకూరు అక్టోబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని పరకాల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి రోడ్డు లోని డి. పి .ఆర్ .గార్డెన్స్ నందు తేదీ.28-10-2025 న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్ తెలియజేసారు.18 సంవత్సరాలు నిండిన యువకులు అందరూ రక్తదానం చేసి మెగా రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరు మండల ప్రజలకు తెలియజేశారు .మీరు చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని సిఐ తెలిపారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**- ఎస్సై పిల్లల రాజు**



దంతాలపల్లి,అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): అప్పుల బాధతో ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్సై పిల్లల రాజు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం దంతాలపల్లి గ్రామానికి చెందిన గడ్డం ఉప్పలయ్య (48) కొంత కాలంగా ప్లైవుడ్ షాప్ నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తన అవసరాల నిమిత్తం ఫైనాన్స్ కంపెనీలో దాదాపు రు.75 లక్షలు లోన్ తీసుకున్నాడు. కాని గత కొన్ని రోజులుగా షాప్ సరిగ్గా నడవకపోవడం వలన అప్పులు చెల్లించలేనన్న బాధలో మనస్థాపనికి గురై సోమవారం ఉదయం 5.30 గంటల సమయంలో తన ఇంట్లో రేకులకి ఉరి వేసుకొని చని పోయాడని,మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# చెరువు పనులలో పూర్తి నిర్లక్ష్యం కనబరుస్తున్న ప్రభుత్వం

**- మెపా ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధం**

**- మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**




నెల్లికుదురు అక్టోబర్ 27 మేజర్ న్యూస్(సూర్య) : ముదిరాజుల సమస్యల సాధన కోసం పల్లె పల్లెకు మోపా తీసుకువెళ్తామని మోప వ్యవస్థాపకరాష్ట్ర అధ్యక్షులుపులి దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనమెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ తో కలిసి రాష్ట్ర కార్యదర్శితోట రమేష్ మాట్లాడుతూ.. గత సంవత్సరం కురిసిన వర్షాల కారణంగా నెల్లికుదురు మండలంలో 47 చెరువులు కుంటలు తెగి తీవ్ర నష్టం ఏర్పడిందని అన్ని పూర్తి అయిన ఇంకా రాజులకొత్తపల్లి పెద్దచెరువు 1 కోటి 47 లక్షల టెండర్ పనులు, రావిరాల చెరువు 76 లక్షల టెండర్ పనులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని, ఇప్పటికే ముదిరాజ్ మత్సకారులకు, ఆయకట్టు రైతులకు నష్టం జరిగిన నష్టాన్ని పూర్తి చేయలేమని,ఈ నష్టాన్ని పూర్తి చేయడానికి ముదిరాజ్ లు, రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని ఈ విషయంలో మెపా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే గారికి వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందనీ ఇప్పటికైన సమస్య పరిష్కారం చేయాలని లేనిచో ముదిరాజ్ లు , రైతుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ధర్నా చేయడానికైనా వెనుకాడబోమని అన్నారు. జిల్లాలో ముదిరాజ్ సమస్యల సాధన కోసం పల్లె పల్లెకు మెపా ను తీసుకెళ్తా మని,ముదిరాజ్ యువత అందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులుచిరుత వెంకటేశ్వర్లు,పొన్నం రాజు, నీరటి రాజు, జిల్లా నాయకులు తోటసురేష్, తోటసతీష్, రొయ్యలచంటి, మహేందర్, యాకయ్య, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలకు శిక్షణ





కేసముద్రం,అక్టోబర్ 27: మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం కేసముద్రం రైతు వేదిక యందు వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ,సహకార శాఖ, పంచాయత్ రాజ్ శాఖ,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ఈ వానాకాలం 2025 సీజన్ గాను వరి ధాన్యం కొనుగోలు పై మండలంలోని కొనుగోలు సెంటర్ల ఇంచార్జీ లకు, హార్వెస్టర్ల యజమానులకు నాణ్యత ప్రమాణాల మీద, రైతు మద్దతు ధర పొందే విషయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం వరి పంటకు 2025-26 వానకాలం సీజన్ కు గాను గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2369 మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. దీంతోపాటు ప్రభుత్వం సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నందున రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని,విక్రయానికి తీసుకువచ్చే ముందు 17 శాతం లోపు తేమ ఉండేటట్లుగా చూసు కోవాలని, రైతులు వారి చెలక వద్దనే ధాన్యాన్ని తూర్పాలు పట్టుకొని మట్టి పెల్లలు,చెత్తాచెదారం లేకుండా 17 శాతం లోపు తేమ ఉండేటట్లు చూసుకున్న తర్వాత మాత్రమే ధాన్యం కొనుగోలు సెంటర్ కు తీసుకురావాలని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, కేసముద్రం మండల తహసీల్దార్ జి. వివేక్ తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కావలసినటువంటి గన్ని బ్యాగులు, టార్పాలిన్స్, మాయిచ్చర్ మిషన్లు, ఎలక్ట్రిసిటీ, నీటి వసతి మైంటైన్ చేయాలని మండల తహసిల్దార్ వివేక్ సొసైటీ సీఈఓ లకు తెలిపారు. హార్వెస్టర్ యజమానులు పంట కోత చేసే ముందు హార్వెస్టర్ ఫ్యాన్ స్పీడు 18 నుంచి 20 ఆర్పిఎం ఉండేటట్లు చూసుకోవాలని,ఎట్టి పరిస్థితిలో పచ్చిగా ఉన్నప్పుడు వరి కోతలు చేపట్టరాదని తెలిపారు. కేసముద్రం ఎంపీడీవో క్రాంతి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను రైతులు పాటించి ధాన్యము కొనుగోలు సెంటర్ కు వచ్చే విధంగా సెంటర్ ఇన్చార్జిలు,జి పి ఓ లు ,వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు విరివిగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం సెకండ్ ఎస్సై నరేష్, మండలములోని పీఏసీఎస్ సీఈఓ లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, జిపిఓలు వ్యవసాయ విస్తరణ అధికారులు,హార్వెస్టర్ యజమానులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు
- కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు

పెద్దవంగర, అక్టోబర్ 27, (సూర్య న్యూస్): ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోడు చేస్తేనే రైతులకు లబ్ధి చేకూరుతుందని, రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు అన్నారు పెద్దవంగర మండల కేంద్రంలోని (ఐకెపి) శ్రీ లక్ష్మీ సమైఖ్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండలు సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఐకెపి కొనుగోలుదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో స్వామి నాయక్ ఆర్ ఐ లస్కర్, ఏపీఎం పాష,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భానోత్ గోపాల్ నాయక్, ముత్యాల పూర్ణచందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిసెట్టి సైదులు, సీనియర్ నాయకులు సంకేపల్లి రవీందర్ రెడ్డి మండల మహిళా అధ్యక్షులు చిలుక దేవేంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పీఎం జూగా పథకం పనులు ప్రారంభం



గూడూరు అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య ): సోమవారం రోజున మండలంలోని ఊట్ల గ్రామంలో పీఎం జూగా పథకం పనులు ప్రారంభించారు ప్రారంభ కార్యక్రమానికి ఎస్ ఈ విజేందర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం జూగా పథకంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన భారతదేశంలోని గిరిజనుల గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకం ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15- 2024 న ప్రారంభించారని ఈ పథకం కింద గృహాలకు వారి పైకప్పులపై సౌరఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందించడం జరుగుతుందని ఆయన అన్నారు , అనంతరం స్తంభాల నిర్మాణ పనుల భద్రత అవగాహన కార్యక్రమం ఊట్ల గ్రామ వినియోగదారులకు సురక్షితమైన నమ్మదగిన విద్యుత్తు వినియోగం చేయడానికి భద్రతా సూచనలు వివరించారు, ఈ కార్యక్రమంలో డి. సునీతా దేవి, డి ఈ ( ఎంఆర్‌టి నిర్మాణం), కె. కవిత, ఏ డి ఈ (ఆపరేషన్), గూడూరు,ఎం. ఇలయ్య, ఏ డి ఈ (నిర్మాణం) బి. వి. వెంకట రమణ, ఏఈ (నిర్మాణం) డి. సురేష్, ఇన్-ఛార్జ్ ఏ ఈ ఎస్ లక్ష్మణ్, సబ్-ఇంజనీర్ పాల్గొన్నారు.

# తరిగొప్పుల ఎంపీడీవోగా లావణ్య



తరిగొప్పుల అక్టోబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : తరిగొప్పుల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా లావణ్య సోమవారం రోజున పదవీ బాధ్యతలు స్వీకరించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూపు వన్ ఫలితాల్లో ఎంపీడీవో గా ఎన్నికయ్యారు ఇన్చార్జి ఎంపీడీవో గా దేవేందర్ రెడ్డి ఇప్పటివరకు విధులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన స్థానంలో ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన లావణ్యను అభినందించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, తరిగొప్పుల మండల కార్యదర్శిలు పాల్గొన్నారు.

# పాకనాటి సోమారెడ్డి ఇకలేరు

- సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు




పెద్దవంగర, అక్టోబర్ 27, (సూర్య న్యూస్) : పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకుడు మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాకనాటి సోమారెడ్డి అకాల మరణం చెందారు. మండల పార్టీ సీనియర్ నాయకుడి మరణ వార్త విన్న బిఆర్ఎస్ నాయకులు సోమారెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సోమారెడ్డి మరణించడం పార్టీకి తీరని లోటు అని బిఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, సీనియర్ నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, నాయకులు శ్రీరామ్ సుధీర్, చలిదండి సుధాకర్, కొండపల్లి విజయ్ పాల్ రెడ్డి, పసులేటి వెంకటరామయ్య, బోదపల్లి అశోక్, అనపురం రవి నిమ్మల శ్రీనివాస్, నారాయణ, రెడ్యా నాయక్, దేవేందర్, అనుదీప్, రాజు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించిన పుల్యాల కిషన్







కాజీపేట అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్లో అమరవీరుల దినోత్సవాల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డిసిపి అంకిత్ సలహా తో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి సూచన మేరకు మడికొండ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ పుల్యాల కిషన్ సారథ్యంలో మడికొండ పరిధిలో ఉన్న ప్రభుత్వ బాలుర మరియు బాలికల పాఠశాల విద్యార్థులను పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి వారితో పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ముఖ్య ఉద్దేశం గురించి ఇన్స్పెక్టర్ కిషన్ వివరిస్తూ పోలీస్ స్టేషన్ అంటే విద్యార్థులు కానీ, ప్రజలు కానీ ఎవ్వరు కూడా స్టేషన్ రావడానికి భయపడకూడదు అని, వారికి ఏ సమయంలో అయినా వచ్చే విధంగా పోలీస్ స్టేషన్ తలుపులు తెరిచే ఉంటాయని సూచించడం జరిగింది. అదేవిధంగా పోలీస్ సిబ్బంది ఏ విధంగా పనిచేస్తారు పనిచేయడంతో పాటు సంబంధిత రికార్డులు, జనరల్ డైరీ, ఎఫ్ ఐ ఆర్, ఇండెక్స్, సన్నిహిత రిజిస్టర్, రైట్ గేర్ ఎక్విప్మెంట్, వి హెచ్ ఎఫ్ సెట్ మొదలైన వాటిని గురించి వివరించి చెప్పడం జరిగింది. అంతేకాకుండా పిల్లలకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సామాజిక దురాచారాలు, బాల్యవివాహాలు, గుట్కా, గుడుంబా, గాంబ్లింగ్, వంటి వాటిపట్ల పోలీస్ వారి కఠిన వైఖరి గురించి సూచించడం జరిగింది. ఎవరికైనా ఆపద వస్తే వెంటనే స్పందించడం కోసం డయల్ 100 వాడడం మరియు రోడ్డు ప్రమాదాలు, మద్యం సేవించి వాహనం నడపడం వలన జరిగే ప్రమాదాలు తెలపడం జరిగింది. ప్రస్తుత కాలంలో ఆన్లైన్ ద్వారా జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థులు సరైన అవగాహన కలిగి ఉండాలని, ఆన్లైన్ లో గుర్తు తెలియని వ్యక్తులు పట్ల జాగ్రత్తగా ఉండాలని. ఏదైనా ఆపద సంభవిస్తే వెంటనే 1930 కి సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా స్టేషన్ లో ఉన్న ప్రతి ఆఫీసు రూములు ఎస్హెచ్ఓ ఆఫీస్, సన్నిహిత, రైటర్ గదలను చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, ఎస్ ఐ రాజ్ కుమార్, రామ్మోహన్, హెడ్ కానిస్టేబుల్ జి జయరాజ్ పోలీస్ సిబ్బందితో పాటు సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# దేవదేవుడికి ఫలపంచామృతాలతో మహా రుద్రాభిషేకం



కాజీపేట అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) కార్తీక్ మాసం మొదటి సోమవారం సందర్భంగా దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన మెట్టుగుట్టపై కొలువై ఉన్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి ఫల పంచామృతాలతో మహా రుద్రాభిషేకం నిర్వహించబడింది. అనంతరం దేవదేవుడికి అన్నపూజ చేసి ప్రత్యేకంగా అలంకరించి దర్శనానికి వచ్చిన భక్తులకు నిత్య హారతులతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఆదేశానుసారం భక్తులతో సామూహిక దీపోత్సవం నిర్వహించి మహిళా భక్తులకు వాయినాలు ఇవ్వడం జరిగింది. తదుపరి హరిహరులకు ఆకాశదీపోత్సవం నిర్వహించి శివలింగానికి ప్రదోషకాలంలో రుద్రాభిషేకం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మెట్టు రామలింగేశ్వర ఆలయ కార్య నిర్వహణ అధికారి మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ శనివారం ఏకాదశి సందర్భంగా శ్రీరామ కోటి స్తుపమునకు అభిషేకం చేసి, రామకోటి రాసిన పత్రాలను స్తుపంలో నిక్షిప్తం చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిగ్రాహణాధికారి ఆర్. సునీత, ఎస్. సత్యనారాయణ ఆధ్వర్యంలో అర్చకులు రాగిచెడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ వేదమంత్రాలతో పూజ కార్యక్రమాలు నిర్వహించగా ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# రైతుకు నష్టం జరుగకుండా పంటలను కొనాలి

- అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న



దంతాలపల్లి,అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య):రైతుకు నష్టం జరగకుండా పంటలను కొనాలని కోరుతూ సోమవారం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఊడుగుల లింగన్న,డివిజన్ అధ్యక్షులు చిర్ర యాకన్నల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కనీస మద్దతు ధర (ఎంఎస్పి) వర్తింపజేయాలని,ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్పిని అక్షరాలా అమలు చేయాలని, రైతులు నష్టపోకుండా సరైన ధర లభించేలా చూడాలని,ప్రభుత్వమే అన్ని రకాల పంటలను కొనుగోలు చేయాలని,మార్కెట్లో ధరలు పడిపోతున్నాయి. ప్రభుత్వమే ముందుకు వచ్చి అన్ని పంటలను ఎంఎస్పితో కొనుగోలు చేయాలని కోరారు.కార్యక్రమంలో వర్రే వెంకన్న,చిమ్ముల కమలాకర్,సంపత్,లక్ష్మి,రాములు,రాజు పాల్గొన్నారు.

# గ్రామీణ హమాలీ,కూలీల రేట్లు పెంచాలని తహశీల్దార్కు వినతి పత్రం అందజేత



కేసముద్రం,అక్టోబర్ 27: ఏఐసీటీయు కార్మిక సంఘం అనుబంధం గ్రామీణ హమాలీల,కూలీ ల రేట్లు పెంచాలని కోరుతూ సోమవారం కేసముద్రం మండల తహశీల్దార్ వివేక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి హమాలీల రేట్లు పెరగకుండా ఉండడం మూలంగా వారి యొక్క జీవనోపాధి ఇబ్బందిగా మారిందని, అదేవిధంగా కోఆపరేటివ్ బ్యాంకులు, ఐకెపి సెంటర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయిస్తుందని, ఆయా సెంటర్లలో పనిచేసే హమాలీలకు, కూలీలకు, కాంట,లోడింగ్, లారీలకు టార్పాల్ కప్పడం, తాడు కట్టడం,తదితర పనుల కింద బస్తా ఒకటికి 18-50 పైసలు చొప్పున ఇస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బస్తా ఒక్కంటికి 25 రూపాయల చొప్పున ఇవ్వాలని, ఆ విధంగా రేట్లు పెంచాలని మండల తహశీల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతుందని కంచ వెంకన్న తెలిపారు. హమాలీ ,కూలీల రేట్లు పెంచని లేనియెడల ఉద్యమాలు చేపడతామని కంచ వెంకన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో సకినాల నరేష్, బట్టు మురళి, కొమ్ము అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన గోపా డివిజన్ అధ్యక్షులు



కేసముద్రం,అక్టోబర్ 27: కేసముద్రం మున్సిపల్ కేంద్రం,మార్కెట్ బజార్ లోని వికాస్ ఫ్యాన్సీ క్లాస్ స్టోర్ యజమాని కొత్తకొండ యాదగిరి, వీరస్వామి, సాగర్, రమేష్,శ్రీనివాస్ తల్లి చిలకమ్మ ఇటీవల అనారోగ్యంతో వచ్చిందగా విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట శ్రావణ్, అవినాష్, ఆకాష్, విద్యాధర్,కళాధర్, మనోజ్,భాను ప్రకాష్, అమర్ తదితరులు ఉన్నారు.

# హలో మాదిగ ఛలో హైదరాబాద్

**- సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి**
**- నవంబర్ 01 హైదరాబాదులో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ను విజయవంతం చేయాలి**
**- కందుకూరి సోమన్న**



కమలాపూర్ అక్టోబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిని ఇప్పటి వరకు అరెస్టు చేయకుండా నిర్లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఎమ్మార్పీ హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మండిపడ్డారు. సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ శనిగరపు రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. నేటికీ దళితుల పై దాడులు జరుగుతూనే ఉన్నాయని దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేయకుండా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. ఇలాంటి దాడులు అగ్రవర్ణాల వారిపై జరిగితే ఏకంగా ఎన్కౌంటర్ లే జరుగుతున్నాయని అన్నారు. సామాన్యులకు రక్షణ లేదని న్యాయస్థానాలను ఆశ్రయిస్తే ఆ న్యాయస్థానంలో ఉండే దళిత ప్రధాన న్యాయమూర్తి కి కూడా రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన న్యాయమూర్తి జరిగిన దాడిని యావత్తూ దళిత జాతిపై జరిగిన దాడి అని పేర్కొన్నారు. తక్షణమే రాకేష్ కిషోర్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 01 న హైదరాబాదులో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు ప్రతి మాదిగ కుటుంబం నుండి ఒక్కరు పాల్గొనేలా చూడాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు సూచనలు చేశారు. అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాము మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నవంబర్ 1న హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన కార్యక్రమానికి వివిధ పార్టీలలో ఉన్న మాదిగ సోదరులు హాజరు కావాలని రాము కోరారు. ఇలాంటి సమయంలో పార్టీలకు అతీతంగా మాదిగలు అంత ఒక్కటి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ,ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ,ఎంఎస్పి సీనియర్ నాయకులు ప్రసాద్ మాదిగ,అంబటి భూమయ్య,ఈసంపెల్లి స్వామి,అంకిళ్ళ రాజమల్లు, మాట్ల బాబు,జన్ను పోచాలు, రవి, కొలుగూరి ఆవిష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

**- టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్**
**- మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు**

కేసముద్రం,అక్టోబర్ 27: 2017లో పార్లమెంటు చేసిన చట్టంననుసరించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ సర్వీసున్న ఉపాధ్యాయు లు ఖచ్చితంగా ఈ రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ( టెట్ ) లో ఉత్తీర్ణులు కావాల్సిందేనని ఇచ్చిన తీర్పు తో ఉపాధ్యాయులందరూ ఆందోళన చెందుతు న్నారని,తక్షణమే వారికి ప్రత్యేక టెట్ నిర్వహిం చాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ , మండల ప్రధాన కార్యదర్శి నన్నపనేని నరసింహరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు విధులు నిర్వహిస్తున్న పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో వేరువేరుగా మాట్లాడుతూ.. తెలంగాణ విద్యాశాఖలో టెట్ ప్రవేశపెట్టే వరకు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా నియామకమైన వారిలో బీఈడీ చేసిన వారు చాలామంది ఉన్నారనీ, ఇప్పుడున్న టెట్ నిబంధనల ప్రకారం బీఈడీ వారికి టెట్ పేపర్ 1 రాసే అవకాశం లేదనీ అన్నారు.టెట్ పేపర్ 1 పాస్ కావాలంటే డి ఈ డి అర్హత ఉండాలని, ఇది లేనివారికి కనీసం టెట్ అప్లై చేయడానికి కూడా అవకాశం లేదని ఇలాంటి సందర్భంలో వారు టెట్ 1 ఎలా పాస్ కావాలో తెలియక ఆ ఉపాధ్యా యులంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. అంతేకాదు టెట్ నుండి మినహాయింపును కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఉపాధ్యా యులకు విద్యా హక్కు చట్టం లోని 23(2) నిబంధన వలన చుక్కెదురైందని,దీనిని పార్లమెంట్ ఉభయసభలు సవరిస్తూ ఆమోదించి చట్టం చేస్తే ఈ సమస్య పరిష్కరించబడుతుందనిసూచించారు. లేదా ప్రభుత్వమే వీరి కోసం ప్రత్యేక టెట్ నిర్వహించడం ద్వారా సమస్య పరిష్క రించబడుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, ఉపాధ్యా యులు శ్రీనివాస్, నరసింహస్వామి, ఏ.శ్రీదేవి పాల్గొన్నారు.





# ర్యాలీని విజయవంతం చేయాలి



కేసముద్రం,అక్టోబర్ 27: ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం స్థానిక పూలే సెంటర్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జాతీయ నాయకులు ముమ్మడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ నవంబర్ ఒకటో తారీకు హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సిజెఐ గవాయి పై దాడిని నిరసిస్తూ నిరసన ర్యాలీ లక్ష మందితో నిర్వహించ నున్నారని, మండలంలో ఉన్న దళితులు, గిరిజనులు ,మేధావులు నిరసన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ప్రధాన న్యాయ మూర్తి పైన బూటు విసిరిన లాయర్ ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కన్వీనర్ కందిపాటి బిక్షపతి,వీహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్,ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జ్ జల్లంపల్లి శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు ఏర్పుల మహేష్, ఈదురు సామెల్, మండల నాయకురాలు కొమ్ము రమాదేవి, ఎమ్మార్పీఎస్ నాయకులు జల్లంపల్లి శ్రీను, జెల్లంపల్లి బిక్షపతి, గుండె యాకన్న, జల్లంపల్లి సురేష్, జల్లంపల్లి సిద్దు, కొంగరి వేణు, సుంచు సాయి తేజ్, బానోత్ వెంకన్న ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాసభను జయప్రదం చేయండి

**- తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి**



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 27 మేజర్ న్యూస్): జనగామ జిల్లా కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక జిల్లా మహాసభ మంగళవారం ఉదయం 11:00 గంటలకు జయప్రదం చేయాలని భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్ తాండ్ర ఆనందం పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సమస్యలు పరిష్కారం కోసం మూడు సంవత్సరాల రాబోవు నిర్మాణం కోసం తదితర అంశాల పైన ఈ మహాసభ ఉంటుంది అని. తెలంగాణ ప్రభుత్వం భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా 12 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది ప్రమాద మరణం సహజ మరణం పూర్తి అంగవైకల్యం పక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ప్రైవేటు భీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు ట్రయల్ బ్రేజర్ అనే బ్రోకర్ సంస్థ ద్వారా 12వ నెంబర్ జీవోను విడుదల చేసిన రెండవ రోజు 1996 చట్టవేదంగా కార్మికుల సొమ్ము 346 కోట్లు బదిలీ చేశారు అడ్వైజరి బోర్డు కమిటీ లేకుండా అధికారులే ఈ తథాంగం నడపడం చట్ట వ్యతిరేకం ప్రభుత్వ పెద్దలు కొంతమంది అధికారులు కుమ్మక్కై ప్రైవేట్ బీమా కంపెనీలకు దోచిపెట్టి నిర్ణయం చేశారు. ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు బెన్ఫిట్స్ అందించాలి 12 నంబర్ జీవోను సవరించి బీమా కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లను తిరిగి బోర్డులో జమ చేయాలని వారు అన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం సిఐటియు అనుబంధం భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ జరుగుతుంది ఈ మహాసభకు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు ముఖ్యఅతిథిగా వస్తున్నారు కావున జనగామ జిల్లా భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు.

# శ్రీసోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం



పాలకుర్తి అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా తొలి సోమవారం కార్తీక దీపోత్సవం వైభ వంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు, పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## - గొల్లపల్లి నాగయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 27మేజర్ న్యూస్) : జనగామ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో మంగళవారం గంగాపురం మహేందర్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి నాగయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ఇల్లు లేని వారికి ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పటేల్ గూడెం లో బచ్చన్నపేటలో జనగామ పట్టణంలో గుడిసెలు వేసిన వారికి ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చి ఇల్లు కట్టించాలని అన్నారు. మహిళలకు మహాలక్ష్మి పేరుతో 2500 ఇవ్వాలని పెళ్లి కానుక తులం బంగారం ఇవ్వాలని భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ విచ్చిన మాట ప్రకారంగా 12 వేల రూపాయలు అకౌంట్ లో జమ చేస్తానని రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు జమ చేయకపోవడం ఆంతర్యం ఏమిటి అని వారు ప్రశ్నించారు. ఉపాధి హామీలో రోజుకు 600 ఇవ్వాలని సంవత్సరానికి ?200 పని దినాలు కల్పించాలని మున్సిపల్ కేంద్రాలలో ఉపాధి హామీ పని కల్పించి వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జనగామ జిల్లా సింగారపు రమేష్ జిల్లా కమిటీ సభ్యులు పొతుకునూరి ఉపేందర్ గోసంగి శంకరయ్య సోమసత్యం వడ్లకొండ సుధాకర్ ఇంజ ఎల్లయ్య రాములు సంపూర్ణ పద్మ బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో ఆసుపత్రిని నిర్మించొద్దు

## - ఈక విజయకుమార్



కొత్తగూడ అక్టోబర్ 27 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ, గంగారం మండలాల ప్రజా ఆరోగ్య సౌకర్యం రీత్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడ కు మంజూరు చేసిన 30పడకల ఆసుపత్రిని నిబంధన ల ప్రకారం జనావాసల్లో,ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలు,మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నిర్మాణం చేయకుండా ప్రత్యేక ప్రాంతం లో నిర్మాణం చేయాలని నిబంధనలు చెపుతున్నప్పటికీ అవి ఏవి పట్టించుకోకుండా మండల అధికారులు ప్రజల ఆరోగ్యం తో చలగాటం ఆడే విధంగా చర్యలు చేపట్టారాని, ఆసుపత్రి కీ వచ్చే రోగుల బారినుండి ఆయా ప్రాంతాలలో సంచరించే జనావలికి ఎలాంటి నిబ్బందులు లేకుండా ఉంటుందని,కానీ ఆలోచన చేయకుండా కొత్తగూడ లో మంజూరు అయిన ప్రభుత్వ ఆసుపత్రిని సూచించిన నిబంధనలకు విరుదంగా కొత్తగూడ అంగడి గ్రౌండ్ లో నిర్మాణం చేయడం కోసం మంత్రి సీతక్క కు తప్పుడు సమాచారం ఇచ్చి మండల అధికారులు ఇష్టా రాజ్యాంగా శంకుస్థాపన చేయించారని అందు వల్ల ఈ ప్రాంతం లో ఉండబడిన గిర్జన సంక్షేమ పాఠశాలలు ప్రభత్వ కలశాల,హాస్టల్స్,అంగన్వాడీ కేంద్రంతో పాటు కార్యాలయాలు ఉన్నాయని ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేస్తే ఇక్కడ నివాసం ఉంటున్న విద్యార్థినీ,విద్యార్థులు,అధికారులు ఆసుపత్రి కి వచ్చే రోగులతో తీవ్రమైన ఇబ్బందులను ఎదురుకుంటారని తక్షణమే ఇక్కడ నిర్మాణం చేసే ప్రభుత్వ ఆసుపత్రి ని వేరే చోట కు మార్పు చేసి నిర్మాణం చేపట్టాలని, తుడుందెబ్బ అధ్యక్షులు ఈక విజయ్ కుమార్ సోమవారం రోజున కొత్తగూడ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణం లో జరిగిన సమావేశం లో ప్రభుత్వం ను డిమాండ్ చేశారు, ఈ సమావేశం లో సిడం రమేష్,కుంజ సతీష్,వజ్జ జయందర్,ప్రదీప్ సంతోష్ లు పాల్గొన్నారు.

# మంతెన మణికుమార్ పుట్టినరోజు వేడుకలు

## - భగత్‌సింగ్ చౌక్‌లో మొక్కలు నాటిన మణికుమార్

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 27 మేజర్ న్యూస్) : జనగామ అమ్మ ఫౌండేషన్ బర్త్డే ట్రీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణం లోని స్థానిక సంజయ్ నగర్ లోని భగత్ సింగ్ చౌక్ లో మొక్కలు నాటి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ బర్త్డే ట్రీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ పుట్టినరోజు సందర్భంగా భగత్ సింగ్ చౌక్ అమ్మ ఫౌండేషన్ ఆఫీస్ నందు మొక్కలు నాటి జరుపుకోవడం చాలా సంతోషమని ఇప్పుడున్న యువతకు ఆదర్శంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకలితో అలమటించే నిలువనీడ లెని నిరాశ్రయులకు అనాధలకు అభాగ్యులకు అండగా నిలుస్తూ అన్నదానం వస్త్ర దానం చేస్తూ యువతకు వారి యొక్క పుట్టినరోజు సందర్భంగా బర్త్ డే సందర్భంగా ఒక మొక్కలు నాటే విధంగా యువత ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా సామాజిక సేవా





కార్యక్రమంలో ముందుండి నడిపిస్తున్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులను అభినందించారు

ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు పండగ నరేష్,బోట్ల సాయి,సల్ల మహేష్,మద్దెల కార్తీక్,వెంపటి అజయ్,బింగి నర్సింహులు,చిక్కుడు నాగేష్,మహమ్మద్ అఫ్రోజ్,పల్లె హరీష్ నిరంజన్,కుమ్మరికుంట్ల హరికృష్ణ,గొల్లూరి చందు,కనకరాజ్, శ్రావణ్, క్రాంతి,అనీల్, పాల్గొన్నారు

# ధర్మక్షేత్ర జ్యోతిష్య గౌరవ పురస్కారం అందుకున్న డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి







దేవరుప్పుల అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): హర్యాన రాష్ట్రంలోని ఈనెల 25, 26వ తేదీలలో కురుక్షేత్ర డెవలప్మెంట్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో ధర్మక్షేత్ర మహా జ్యోతిష్య మహాకుంభ 2025 కార్యక్రమంలో భాగంగా జ్యోతిష్య శాస్త్రంలో నిర్విరామ కృషి చేస్తున్న దేశంలోని గొప్ప జ్యోతిష్యులుగా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి గారిని గుర్తించి ధర్మక్షేత్ర జ్యోతిష్య గౌరవ పురస్కారాన్ని అందజేశారు. ధర్మక్షేత్రగా పిలవబడే కురుక్షేత్రంలో భగవద్గీత అర్జునుడికి ప్రబోధించినటువంటి స్థానంలో కురుక్షేత్ర డెవలప్మెంట్ బోర్డ్ హర్యానా వారి ఆధ్వర్యంలో భారత దేశంలోని వివిధ జ్యోతిష సంస్థలు అన్నీ కలిసి నిర్వహించిన ధర్మక్షేత్ర జ్యోతిష్య మహాకుంభ 2025 ఆహ్వానం మేరకు ఆ కార్యక్రమంలో పాల్గొని భగవద్గీత జ్యోతిష్య ప్రభావం అనే అంశం మీద ప్రసంగించడమే కాకుండా ధర్మక్షేత్ర జ్యోతిష్య గౌరవ పురస్కారాన్ని అందుకోవడం జరిగిందని డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కురుక్షేత్ర డెవలప్మెంట్ బోర్డ్ తరఫున డాక్టర్ బ్రిడ్జ్ మోహన్ భార్గవ్ డాక్టర్ అజయ్ మిశ్రా డాక్టర్ హెచ్ఎస్ రావత్ డాక్టర్ కర్ర వీరభద్రం సిద్ధాంతి వంటి దేశంలోనే గొప్ప జ్యోతిష్యులు అందరు కూడా పాల్గొని భారతదేశము భగవద్గీత జ్యోతిష్య శాస్త్రం యొక్క గొప్పదనాన్ని సనాతన ధర్మం యొక్క ఆవశ్యకాన్ని చాలా చక్కగా వివరించడం జరిగిందని డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి తెలిపారు.

# రైతులు యంత్రికరణ కోసం ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోండి

## మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్



కొత్త గూడ అక్టోబర్ 27 (మేజర్ న్యూస్( సూర్య) : రైతులు యంత్రి కరణ కోసం ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్ అన్నారు సోమవారం రోజున ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కొత్తగూడ మండలంలోని రైతులు వ్యవసాయ పనిముట్లు కోసం మీ క్లస్టర్ రైతు వేదిక లో దరఖాస్తు చేసుకోవాలని బ్యాటిరి స్ప్రేయర్,పవర్ స్ప్రేయర్, ట్రాక్టర్ పని ముట్లు,మరియు స్ట్రా బేలర్ కావలిసిన రైతులు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సంప్రదించాలని ఎస్సీ,ఎస్టీ రైతులకు జనరల్ మహిళా రైతులకు 50% సబ్సిడీ ఇతరులకు 40% సబ్సిడీ ఉంటుందని అప్లికేషన్ తీసుకోవటం చివరి తేది ఈ నెల 31.10.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలు కోసం సంబంధిత వ్యవసాయవిస్తరణఅధికారులను,అప్లికేషన్ ఫారం తో పాటు రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ఇతరఅవసరమైనపత్రాలు తీసుకొని కలవాలని అన్నారు.

# నవంబర్ 03న చలో ఐటిడిఏ ఏటూర్ నాగారం ముట్టడి

- అక్రమ అరెస్టు లతో ఆదివాసీ ఉద్యమాన్ని ఆపలేరు
- తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ దొర



కొత్తగూడ, అక్టోబర్ 27 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండల కేంద్రంలో తుడుం దెబ్బ మండల నాయకులు సమావేశం అయి నవంబర్ 03 న ఐటిడిఎ ఏటూర్ నాగారం ముట్టడి కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమనీ ఉద్దేశించి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ దొర మాట్లాడుతూ 1976 లో అక్రమంగ ఎస్ టి జాబితా లో కలసిన సుగాలి లంబాడి బంజారా ల వలన మూల వసూలైన ఆదివాసీలకు అన్యాయం జరుగుతుంది. 50 సంవత్సరాలుగా ఆదివాసీలకు తీవ్రం అన్యాయం జరుగుతుంది అని అందులో భాగంగా నవంబర్ 03 న ఛలో ఏటూర్ నాగారం లంబాడాలను ఎస్ టి జాబితా నుండి తొలిగించాలి అని వై జంక్షన్ నుండి ర్యాలి- ఐ టి డి ఏ ఏటూర్ నాగారం ముందు మహా ధర్నా కీ తెలంగాణ ఆదివాసీ ప్రజా సంఘాల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపునివ్వడం జరిగింది. ఇటీవల సుప్రీం కోర్ట్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు 4 వారల గడువు ఇచ్చి నివేదికలు పంపాలని సూచించిన కూడా సుప్రీం కోర్ట్ ఇచ్చిన గడువు పూర్తి కావస్తున్న ఈ ప్రభుత్వలు ఇంక కాలయాపన చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమనికి కొత్తగూడెం మండల కేంద్రం లో ఉన్న ఆదివాసీ ప్రజలు ఆదివాసీ అన్ని శాఖల ఉద్యోగులు ఆదివాసీ ప్రజా సంఘల నాయకులు ఆదివాసీ మహిళలు ఆదివాసీ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర%శీ%లో ఎస్ టి జాబితా లో అక్రమంగా కలిసిన సుగాలి లంబాడి బంజారా కులాలు అక్రమంగా కలిశారని ఆర్టికల్ 342(1)(2) కీ విరుద్ధం గా ఎస్ టి జాబితా లోకి వచ్చారన టి ఎ సీ తీర్మాణం జరగలేదని కేవలం ఓటు బ్యాంకు కోసమే వాళ్ళను కలిపారు అని అన్నారు. అక్రమ అరెస్ట్ లతో ఆదివాసీ ఉద్యమన్ని ఆపలేరు. అక్టోబర్ 26 నామహబూబాబాద్ జిల్లా కేంద్రం లో జరిగిన ఆదివాసీ నిరుద్యోగ మార్చ్ పాస్ట్ కార్యక్రమనికి వచ్చే ఆదివాసీ గొంతుక ఆదివాసీ యువ నాయకులు డా. మైపతి అరుణ్ కుమార్ నీ బయటికి రాకుండా అక్రమంగా హౌస్ అరెస్టు చేయడాన్ని యావత్ ఆదివాసీ సమాజం తీవ్రంగా కండిస్తుంది. ఆదివాసీలు పూర్వం నుండి తమ హక్కుల కోసం పోరాడారు అని ఆదివాసీలు తమ స్వేచ్ఛ స్వాతంత్రం తమ హక్కుల కోసం ఆర్యులు కాకతీయులు ముస్లిం బ్రిటిష్ నిజం లతో పోరాడి తమ హక్కులను దక్కించుకున్న చరిత్ర ఆదివాసీ లకు ఉందని పోరాటం లో ఎందరో ఆదివాసీ పోరాట యోధులు ఆదివాసీ ల హక్కుల కోసం నెత్తురు చిందించారు అని అక్రమ కేసులు అరెస్టు లతో ఆదివాసీల ఉద్యమాన్ని ఆపలేరు అని అన్నారు. ఈకార్యక్రమం లో తుడుం దెబ్బ మండల నాయకులు మల్లెల సారయ్య కోటేం నాగేశ్వర్ రావు ఈసం వెంకన్న తుర్స అనిల్ తుర్స క్రిష్ణ ఈసం రంగా రావు దనసరి శ్రీను పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నెల్లికుదురు అక్టోబర్ 27 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచే పథకాలలో భాగంగా కల్యాణ లక్ష్మి చెక్కులనుసోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ చందా నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతులమీదుగాకల్యాణలక్ష్మి చెక్కులనులబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వంప్రతి పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంగాఅందుబాటులో ఉంటుందనిఅన్నారు. అర్హులైన కల్యాణలక్ష్మి లబ్ధిదారులలోబిసి18 మందికి,ఎస్టీలలో 11 మందికి, ఎస్సీలలో నలుగురికి,షాది ముబారక్ ఒకరికి మొత్తంగా 34 మందికికళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ పద్మ పంచాయతీ కార్యదర్శులు మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు,

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- ప్రమాదాలకు నిలయంగా నెల్లుట్ల ఆర్టీసీ క్రాస్ రోడ్



లింగాలఘణపురం అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం కేంద్రంలో నెల్లుట్ల ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద బైక్, లారి జరిగిన ప్రమాదంలో మృతి చెందిన యువకుడు రఘునాథపల్లి మండలం కంచనపల్లికి చెందిన సంజయ్ గా గుర్తించారు. తీవ్ర గాయాలైన యువకుడు లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బూడిద ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ తరలించారు. నెల్లుట్ల బ్రిడ్జి వద్ద ప్రమాదకరంగా ఉందని గతంలో కూడా ఎంతో మందిచనిపోయారని పలువురు ఆరోపిస్తున్నారు.

# నేడే ఆత్మకూరు పంచకూట

# శివాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

- ఉత్సవాల్లో పాల్గొంటున్న అతిరథ మహారథులు
- భక్తుల కోసం సకల ఏర్పాట్లు పూర్తి



ఆత్మకూరు అక్టోబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): భక్తిశ్రద్ధలతో కోరి కొలిచే భక్తులకు కొంగు బంగారం పంచకూట శివలింగాల ఆలయ మహాదేవ స్వామి పూజలు చేసిన భక్తులకు కోరికలు నెరవేరుతున్నాయి. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచకూట శివలింగాల శివాలయం వెయ్యి సంవత్సరాలు పూజలందుకొని శిథిలావస్థ కు చేరుకోవడంతో భక్తులు దాతల విరాళాలతో పునర్నిర్మాణము పూర్తిచేసుకుంది. గత సంవత్సరం కార్తీక మాసంలో అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవాలతో పాటు బ్రహ్మోత్సవాలు జరిగాయి. ఈ కార్తిక మాస మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 28 నుంచి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభం అవుతున్నాయి. వేద పండితుల పర్యవేక్షణలో వేదమంత్రోచ్చరణలతో ఉదయం వినాయకునికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం గోపూజ, వేద స్వస్తి, ఏకాదశి రుద్రాభిషేకం, మహా మృత్యుంజయ హోమం హైదరాబాద్ కు చెందిన వేద పండితుల చే నిర్వహించబడును. ఉదయం 5 గంటల నుంచి పంచకూటశివలింగాలకు నిరంతరం అభిషేకాలు భక్తుల చేత నిర్వహించబడతాయి. సాయంత్రం 6 గంటలకు శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడును. భక్తులందరికీ మహన్న ప్రసాదం తో పాటు రకరకాల నైవేద్యాలు తీర్థప్రసాదలను వితరణ చేయబడును. ఈ బ్రహ్మోత్సవాల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి లతోపాటు వేద పండితులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారు. కావున భక్తులు సకుటుంబకు తో హాజరై శ్రీ పార్వతీ పరమేశుల ఆశీస్సులకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు తెలియజేస్తున్నారు.







# చెన్నారావుపేట ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన వెంకట శివానంద్





చెన్నారావుపేట అక్టోబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా ఎస్ వెంకట శివానంద్ సోమవారం రోజున పదవీ బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవో గా ఎన్నికైన శివానంద్ ను. ఇన్చార్జి ఎంపీడీవో గా ఇప్పటివరకు విధులు నిర్వహించిన శ్రీవాణి. ఈ సందర్భంగా వారి స్థానంలో ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన శివానంద్ ను పూల బొకే అందించి, శాలువా కప్పి, సన్మానించి అభినందనలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాఈతి సిబ్బంది, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను
# కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



శాయంపేట, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతుందని, వెయ్యి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని మాందారి పేట లో మహిళా గ్రూపు సభ్యురాలైన కుక్కల రమకు సంచార చేపల విక్రయ వాహనానం మంజూరు కాగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు సబ్సిడీ ద్వారా రుణ సదుపాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కనిపిస్తుందని, దానిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా బలపడాలని కోరారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మహిళలు ఎదగ డానికి సంచార వాహనాలు కాక,మీసేవ సెంటర్లు గానీ,పెట్రోల్ బంకులు కానీ,బస్సులు కానీ,సోలార్ ప్లాంట్ లు కానీ మహిళా సంఘాల ద్వారా పెట్టుకొనుటకు ప్రభుత్వం ప్రోత్సహి స్తుందని. మహిళలు ఆర్థికంగా ఇతరులకు పెట్టుబడి పెట్టే విధంగా అభివృద్ధి చెందాలని రేవంత్ సర్కార్ దృడ సంకల్పంతో ముందుకు పోతూ మహిళలను ప్రోత్సహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, వడ్డేపల్లి శ్రీనివాస్, జంగారెడ్డి,బాసవి మార్కం డేయ, రవి, మహిళా సంఘాల నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే






కేసముద్రం,అక్టోబర్ 27: కేసముద్రం మున్సిపల్ కేంద్రానికి చెందిన బీజేపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాతృ మూర్తి వల్లభు లక్ష్మి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సోమవారం వల్లభు వెంకటేశ్వర్లు స్వగృహానికి వెళ్లి వల్లభు లక్ష్మి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మృతురాలు లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు , సీనియర్ నాయకులు బండారి దయాకర్,మాజీ ఉప సర్పంచులు బానోత్ వెంకన్న, మహమ్మద్ రఫీ, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, చింతకుంట్ల యాదగిరి, బనిశెట్టి వెంకటేష్, బానోతు బాలు నాయక్,బోడ విక్కీ తదితరులు పాల్గొన్నారు. భాస్కర్ పార్థీవ దేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కేసముద్రం మండలం, కాట్రపల్లి గ్రామపంచాయతీ శివారు జిల్లెల్ల తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాటోత్ చంద్రు నాయక్ కుమారుడు జాటోత్ భాస్కర్ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్ భాస్కర్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే మురళీనాయక్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, పాల్వాయి వెంకట్ రెడ్డి, సిరికొండ మల్లయ్య,బూర బిక్షపతి, చాగంటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు జాటోత్ లక్ష్మణ్, అడప రవీందర్ ధరావత్ రాజు, శీలం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ

కాజీపేట అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని జరుగుతున్న కార్యక్రమాలలో తమ వంతు బాధ్యతగా 29 అక్టోబర్ బుధవారం రోజున ఉదయం 6 గంటలకు ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్, ఏ.జె పెడల్స్ సంయుక్తంగా సైకిల్ ర్యాలీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి మట్టేవాడ పోలీస్ స్టేషన్ వరకు పోలీస్ అమరవీరులను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ట్రై సిటి రైడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఏ.జె పెడల్స్ జయంత్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం నిరంతరం వారి సేవలు కొనసాగి స్తున్న పోలీస్ సిబ్బందికి సంఘీభావంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరుగు తుందని విధినిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందని ఇది ఒక సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్, కాజీపేట పట్టణ పరిధి లో గల సైకిలిస్టులు బాధ్యతగా తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అనుమాండ్ల విద్యాసాగర్, గోపి, జయరాజ్, జయంత్, శ్రేయాస్, అఖిల్, నిఖిల్, వెంకట్, రాజు, సుదర్శన్, సదాశివ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, అలెగ్జాండర్, మొదలగు వారు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు రితిక



పరకాల, అక్టోబర్ 27: రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలకు పరకాల పట్టణానికి చెందిన పోచంపల్లి రితిక ఎంపిక అయినట్లు క్రియేటివ్ కరాటే డూ వ్యవస్థాపకులు మాడ సంపత్ పేర్కొన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికల్లో రితిక ప్రతిభ చూపినట్లు తెలి పారు. అండర్ 19 56 కిలోల విభాగంలో రితిక ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక అయిందన్నారు. డిసెంబర్ నెలలో జరగనున్న రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన రితికను మాస్టర్ పాపయ్యతో పాటు పలువురు అభినందించారు.

## చేనేత సహకార సంఘంలో నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కార్మికులు




శాయంపేట, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘానికి వివిధ రకాలైన స్కీముల ద్వారా వచ్చిన నిధులను పాలకవర్గం దుర్వినియోగం చేసిందని ఆరోపిస్తూ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని చేనేత సంఘ కార్మికులు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కు మరియు జ్యూళి శాఖ ఏడికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘానికి వివిధ స్కీముల ద్వారా నిధులు వచ్చాయని వాటిని పాలకవర్గం దుర్వినియోగం చేసిందని అలాగే డిసిసిబి బ్యాంక్ హనుమకొండ ద్వారా కార్మికులకు 20 లక్షల రూపాయల రుణమాఫీ వచ్చిందని వాటిని కూడా పాలకవర్గం దుర్వినియోగం చేశారని, డిసిసిబి బ్యాంకు నుండి 30 లక్షల రూపాయలు అప్పుగా తెచ్చారని అట్టి రూపాయలను సంఘ అభివృద్ధి కోసం వాడాలని పాలకవర్గం వాటిని కూడా దుర్వినియోగం చేసిందని, డయింగ్ మిషన్ కు వినియోగించాల్సిన రెండు లక్షల 50 వేల రూపాయలను కూడా దుర్వినియోగం చేశారని సంఘానికి సంబంధించిన అయ్యప్ప సామానులు అమ్మగా 60 వేల రూపాయలు వచ్చాయని కార్మికులకు ట్రైనింగ్ ఇచ్చే విషయంలో ట్రైనింగ్ అధికారులు 48 వేల రూపాయలను మగ్గం పరికరాల కోసం ఇవ్వగా వాటిని కూడా పాలకవర్గం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. సంఘానికి సంబంధించిన నాలుగు ఎకరాల రాగడి భూమి కౌలుకి ఇవ్వగా దాదాపుగా రెండు లక్షల 50వేల రూపాయలు వచ్చాయని, నాలుగు లక్షల 50 వేల రూపాయలు పావుల బిత్తి ద్వారా వచ్చాయని శాయంపేట ఎస్బిఐ బ్యాంక్ నుండి 30 లక్షల రూపాయలకు గాను 1,50,000 రూపాయలు మిర్చి ద్వారా రాగా అట్టి డబ్బులు కూడా దుర్వినియోగం చేశారని అంతేకాక ప్రస్తుత పాలకవర్గ కమిటీ వచ్చినప్పటినుండి నూనె సబ్సిడీ, ప్రభుత్వం ద్వారా నేటి వరకు వచ్చిన గ్రాంట్ల దుర్వినియోగంపై కూడా విచారణ జరపాలని, సంఘంలో మిగులు నూలు దాదాపు 15 లక్షల రూపాయల వరకు ఉంటుందని వీటి అన్నిటిపై అధికారులు సమగ్ర విచారణ జరిపి నిధుల దుర్వినియోగంపై చర్యలు చేపట్టాలని, సంఘాన్ని కాపాడాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి విచారణ చేపడతామని తెలిపారని కార్మిక నాయకులు అన్నారు.

## నూతన ఎంపీడీవోగా మేనక బాధ్యతలు స్వీకరణ



దేవరుప్పుల అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : దేవరుప్పుల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి. మేనక సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న టి. సురేష్ కుమార్ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందేంచే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో గా పనిచేసిన టి. సురేష్ కుమార్ నూతన ఎంపీడీవో ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోను కలిసి అభినందనలు తెలిపారు.